జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php


ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 145 | హైదరాబాద్, మార్చి 18 శుక్రవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00



# తెలంగాణలో భానుడు భగభగలు..

## ప్రజలకు దడ పుట్టిస్తున్న పగటి ఉష్ణోగ్రతలు

ఈ ఏడాది మార్చి నెలలోనే భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. తెలంగాణ లో ఉష్ణోగ్రతలు రోజురోజుకీ రికార్డు స్థాయిలో నమోదు అవుతున్నాయి. కొన్ని జిల్లాల్లో 40 నుండి 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండ తీవ్రతకు రోడ్ల మీద జనాలు కనిపించడం తగ్గిపోయింది. ఈసారి ఎండలు గత సంవత్సరం కంటే తొందరగా మొదలయ్యాయి. దీంతో ఇప్పుడే ఈ స్థాయి లో ఎండలు మండిస్తుంటే.. రానున్న రోజుల్లో ఎండ తీవ్రత ఎలా ఉండబోతుందని ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు. మార్చిలోనే భానుడు భగభగమంటున్నాడు. రాష్ట్రంలోని ఆదిలాబాద్, నిజామాబాద్, రామగుండం, భద్రాచలం, మహబూబ్ నగర్ జిల్లాల్లో 40 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదయ్యింది. నల్లగొండ జిల్లాలో భానుడు సెగలు కక్కుతున్నాడు. దీంతో జిల్లాలో రికార్డ్ స్థాయిలో 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. ఉదయం నుంచే ఎండ తీవ్రతకు తోడు వడగాలులు తోడవడంతో ఉదయం 10 దాటితే చాలు బయటకి రావాలంటే జనం జంకుతున్నారు. దడ పుట్టిస్తున్న పగటి ఉష్ణోగ్రతలతో జనానికి ముచ్చెమటలు పడుతున్నాయి. దీం సాధారణం కంటే నాలుగు డిగ్రీల ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు అవుతుండడం తో జనం బెంబేలెత్తుతున్నారు. ఉష్ణోగ్రతలతో పాటు వడగాల్పులు తీవ్రత ఎక్కువగా ఉండడంతో జనం అల్లాడుతున్నారు. గత వారం రోజులుగా రోజుకో డిగ్రీ చొప్పున ఉష్ణోగ్రతలు పెరుగుతూ వస్తుంది. దీంతో వాతావరణ శాఖ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతుంది. అవసరం ఉంటె తప్ప బయటకు రావద్దని సూచిస్తుంది. హైదరాబాద్ వంటి మహానగరంలో కూడా ఎండలు మండుతున్నాయి. నిన్న మొన్నటి వరకు (మిగతా 2లో..)

# కేసీఆర్ పని ఖతం: ఈటెల



హైదరాబాద్: సీఎం కేసీఆర్ పని ఖతం అని.. ఆయన నియంతృత్వానికి ప్రజలు బుద్ధిచెప్పే రోజులు దగ్గర పడ్డాయని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో ఎగిరేది కాషాయ జెండానేనని ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీలో తాము ఉండకుండా చేయాలనే దురుద్దేశం తోనే సస్పెండ్ చేయించారని దుయ్యబట్టారు. కేసీఆర్ ను వదిలే ప్రసక్తే లేదని.. ఆయన్ను పీకేలు కాపాడలేరన్నారు. 'గవర్నర్ ను అవమానించిన చిల్లర ముఖ్యమంత్రి కేసీఆర్. ఆయన అవమానిస్తోంది గవర్నర్ ను కాదు.. శాసనసభ మర్యాదను అని అర్థం చేసుకోవాలి. కేసీఆర్ తో ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటాం. కేసీఆర్, హరీష్ రావుకు దమ్ముంటే బడ్జెట్ పై నాతో చర్చకు రావాలి. హరీష్ రావుది దొంగలెక్కలు.. కాకి లెక్కల బడ్జెట్అని కాగ్ నివేదిక చెప్పింది. (మిగతా 3లో..)

# బండి సంజయ్‌కి కేటీఆర్ సవాల్..



కరీంనగర్: బీజేపీ చీఫ్ బండి సంజయ్ టార్గెట్ గానే మంత్రి కేటీఆర్ కరీంనగర్ టూర్ సాగింది. బీజేఎలో దూకుడు మీద ఉన్న బండికి చెక్ పెట్టేందుకు మంత్రి గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో పావులు కదుపుతున్నారు టీఆర్ఎస్ నేతలు. అందులో భాగంగా బీజేపీ కార్పొరేటర్లను టీఆర్ఎస్‌లోకి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు మంత్రి కేటీఆర్. బండి సంజయ్‌కి దమ్ముంటే మంత్రి గంగుల కమలాకర్‌పై గెలువాలని సవాల్ చేశారు కేటీఆర్. పార్టీ తరుపున లక్ష మెజార్టీతో గంగులను గెలిపించుకుంటామని అన్నారు. "కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కావాలని బండి సంజయ్ ఎనాడైనా అడిగారా? నేతన్నల కోసం క్లస్టర్ అయినా తెప్పించారా? కరీంనగర్ యువత కోసం ఏం చేసినవ్? తెల్లారి లేస్తే హిందూ, ముస్లిం అంటావ్.. కనీసం గుడి అయినా తీసుకొచ్చారా?" అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. తిమ్మాపూర్ మండలంలోని రేణికుంటలో టీఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించి.. 2లక్షల చెక్‌ను అందించారు కేటీఆర్. తర్వాత ర్యాలీగా కరీంనగర్‌కు వెళ్లారు. కార్పొరేషన్ పరిధిలో 410 కోట్లతో చేపట్టే మానేరు రివర్ ఫ్రంట్ పనులను, నగరంలో ప్రతి రోజు మంచి నీటి సరఫరా పథకానికి సంబంధించిన ఫైలాన్‌ను మంత్రి ఆవిష్కరించారు.



## హోలీ శుభాకాంక్షలు తెలిపిన సీఎం కేసీఆర్

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి కే చంద్ర శేఖర్‌రావు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి సంతోషంగా సాగాలనే సందేశాన్ని హోలీ రంగుల పండుగ ఇస్తుంద న్నారు. ప్రకృతి మెచ్చే రంగులతో హోలీని ఆనందోత్సాహాలతో జరుపు కోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

# కరోనా ఫోర్త్ వేవ్ ఎంట్రీ..

## కీలక ప్రకటన చేసిన శాస్త్రవేత్తలు.. కేర్ తీస్కోవాలంటున్న కేంద్రం



ఢిల్లీ: రెండేళ్లకుపైగా కరోనా మహమ్మారి విరుచుకుపడుతోంది. ఇక థర్డ్‌వేవ్ అయిపోయింది.. జర నిమ్మలం అవుదామనుకుంటున్న ప్రజలకు బ్యాడ్ న్యూస్ చెబుతున్నారు సైంటిస్టులు. కేంద్ర సర్కారు కూడా ఇదే విషయాన్ని మరీ మరీ చెబుతోంది. రాష్ట్రలు అప్రమత్తంగా ఉండాలని, అస్సలు నిర్లక్ష్యం వహించకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని హెచ్చరిస్తున్నారు అధికారులు. కాగా, థర్డ్‌వేవ్‌లో పాజిటివ్ కేసులు పెద్దగా నమోదు కాలేదు. ఇప్పుడు ఫోర్త్‌వేవ్ ఎంట్రీ ఇవ్వబోతోంది. ఈ వేవ్‌లో కరోనా ఎలా ఉంటుందనేది ఆందోళన వ్యక్తం అవుతుంది. సెకండ్‌వేవ్ నుంచి థర్డ్‌వేవ్ వరకు దాదాపు 6 నెలల గ్యాస్ తీసుకున్న కొవిడ్.. ఈ సారి 4 నెలలకే రీ-ఎంట్రీ ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఈ థర్డ్‌వేవ్‌తో కరోనా పీడ వదిలిపోతుందని అనుకునే లోపే శాస్త్రవేత్తలు మరో బాంబు పేల్చారు. నాలుగోవేవ్‌కు నాలుగు నెలలే సమయం ఉందని, వచ్చే జూన్‌లో ఫోర్త్‌వేవ్ ఎంట్రీ ఇచ్చి అక్టోబర్ దాకా కొనసాగుతుందని అంచనా వేశారు. భారత్‌లో కొన్ని రోజులుగా కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. ఇక దేశంలో థర్డ్‌వేవ్ దాదాపు ముగిసినట్లే. ఇప్పుడు నాలుగో వేవ్ దశ జూన్ 22 నాటికి ప్రారంభం అవుతుందని తాజాగా పరిశోధకులు అంచనా వేస్తున్నారు. నాలుగో వేవ్.. నాలుగు నెలల పాటు కొనసాగనుందని ఐఐటీ కాన్పూర్ పరిశోధకులు అంచనా వేశారు. అయితే నాలుగో వేవ్ తీవ్రత అనేది.. వైరస్ వ్యాప్తి, కొత్త వేరియంట్‌ల బట్టి ఉంటుందని స్పష్టం చేశారు. బూస్టర్ డోస్ పంపిణీ, వ్యాక్సినేషన్ లాంటి అంశాలపై కూడా ఫోర్త్‌వేవ్ తీవ్రత ఆధారపడి ఉంటుందని తెలిపారు. నాలుగో వేవ్ ఆగస్టు 15 నుంచి 31 మధ్య కాలంలో గరిష్టానికి చేరుకుంటుందని పరిశోధకులు భావిస్తున్నారు. ఆ తర్వాత కేసులు తగ్గుముఖం పడతాయన్నారు వెల్లడించారు. (మిగతా 2లో..)

# హర్యానాలో హోలీ వేడుకలు..

## సంబురాల్లో గవర్నర్ దత్తన్నతో ఇతర ప్రముఖులు



హర్యానా: గవర్నర్ బండారు దత్తాత్రేయ గురువారం చండీగఢ్‌లోని రాజ్‌భవన్‌లో "హోలీ మిలన్ సమరోహ్"ని నిర్వహించినట్టు గవర్నర్ వ్యక్తిగత కార్యదర్శి కైలాస్ నగేష్ తెలిపారు. కార్యక్రమంలో హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, పంజాబ్ గవర్నర్ బన్వరీలాల్ పురోహిత్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, హర్యానా విధానసభ స్పీకర్ జియాన్ చంద్ గుప్తా, హర్యానా ఉప ముఖ్యమంత్రి దుష్యంత్ చౌతాలా, హర్యానా ప్రధాన కార్యదర్శి సంజీవ్ కౌశల్, హర్యానా సీఎం ప్రధాన కార్యదర్శి డిఎస్ ధేసి, గవర్నర్ కార్యదర్శి అతుల్ ద్వివేది, మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ విపి మాలిక్, సీనియర్ బ్యూరోక్రాట్‌లు, ఇతర ప్రముఖులు "హోలీ మిలన్ సమరోహ్"లో పాల్గొన్నారు.

# పంజాబ్ సీఎం కీలక నిర్ణయం

## అవినీతి అరికట్టేందుకు వ్యక్తిగత వాట్సాప్ నంబర్ విడుదల..



పంజాబ్ : పంజాబ్ కొత్త ముఖ్యమంత్రి భగవంత్ మాన్ అధికార పగ్గాలు చేపట్టగానే పాలనలో దూకుడు పెంచారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చా డానికి వేగంగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే తొలి అడుగు అవినీతి అధికారులపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో గురువారం భగత్‌సింగ్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా అవినీతి నిరోధక హెల్ప్‌లైన్ నంబర్‌ను జారీ చేస్తున్నట్లు ప్రకటించారు. పంజాబ్ ప్రజలు అవినీతికి సంబంధించిన ఫిర్యాదులను వాట్సాప్‌లో పంపాలని సూచించారు. ఇందుకు ప్రత్యేక నెంబర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. అవినీతిపై ఫిర్యాదు చేసేందుకు నా పర్సనల్ వాట్సాప్ నంబర్ అక్కడ ఉంటుందని సీఎం భవంత్ మాన్ ట్వీట్ చేశారు. ఎవరైనా మిమ్మల్ని లంచం అడిగితే దాన్ని వీడియో

(మిగతా 2లో..)

# 'ఆప్' రాజ్యసభ సభ్యుడిగా హర్భజన్ సింగ్..



న్యూఢిల్లీ: టీమిండియా మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ ఆమ్ ఆద్మీ పార్టీ తరపున పంజాబ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించబోతున్నాడు. ఈ నెలాఖరున జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి ఐదు రాజ్యసభ స్థానాలు దక్కనున్నాయి. ఈ నేపథ్యంలో అందులో ఓ స్థానాన్ని హర్భజన్‌కు ఇవ్వాలని పార్టీ నిర్ణయం తీసుకుంది. అంతేకాదు, స్పోర్ట్స్ యూనివర్సిటీ బాధ్యతలను కూడా భజ్జీకి అప్పగించాలని పంజాబ్ కొత్త ముఖ్యమంత్రి భగవంత్ మాన్ యోచిస్తున్నట్టు సమాచారం. పంజాబ్ శాసనసభ ఎన్నికలకు ముందు హర్భజన్ సింగ్ బీజేపీలో చేరుతున్నట్టు వార్తలొచ్చాయి. యువరాజ్ సింగ్, హర్భజన్ సింగ్‌లు బీజేపీలో చేరబోతున్నట్టు అప్పట్లో బీజేపీ సీనియర్ నేత ఒకరు తెలిపారు. అయితే, ఈ వార్తలను హర్భజన్ కొట్టిపడేశాడు. ఆ తర్వాత నవజోత్ సింగ్ సిద్ధూతో కలిసి భజ్జీ ఫొటో దిగడంతో కాంగ్రెస్‌లో చేరబోతున్నాడన్న ప్రచారం కూడా జరిగింది. అయితే, కాంగ్రెస్‌కు కూడా 'టర్బొనేటర్' దూరంగా ఉన్నాడు. ఇప్పుడు అతడిని రాజ్యసభకు పంపుతున్నట్టు 'ఆప్' ప్రకటించింది.



ప్రజా సమస్యలను మీడియా ద్వారా ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా ఎదగాలనుకుంటున్నారా?

అయితే రండి.

రెండు తెలుగు రాష్ట్రాల లోని 294 నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్

మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)

రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం

అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని (Master Key) సాధిద్దాం

వివరాలకు సంప్రదించండి

AP : 88869 11944

TS : 76600 27678, 88860 90484

# పంజాబ్ సీఎం కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

లేదా ఆడియో రికార్డింగ్ చేసి నాకు పంపండి. అవినీతిపరులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలతో మార్చి 23న మరో ప్రత్యేక నంబర్‌ను విడుదల చేస్తామని భగవంత్ మాన్ తెలిపారు. 99% మంది నిజాయితీపరులు, 1% మంది వ్యవస్థను నాశనం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. నిజాయితీపరులైన అధికారులకు నేనెప్పుడూ అండగా ఉంటానని చెప్పారు. ఇప్పుడు పంజాబ్‌లో వారం రికవరీ ఆగిపోతుంది. వారంతా రికవరీ కోసం ఏ నాయకుడూ ఏ అధికారిని వేధించరని సీఎం భగవంత్ స్పష్టం చేశారు. ఇదిలావుంటే, ఢిల్లీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఈ నిర్ణయం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. పంజాబ్‌లో ఇకపై అవినీతికి అంతమే అన్నారు. ఈ ప్రకటనకు ముందు, ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ట్వీట్ చేస్తూ, "పంజాబ్ ప్రజల ప్రయోజనాల కోసం ఈ రోజు చాలా పెద్ద నిర్ణయం తీసుకోబోతున్నాం. పంజాబ్ చరిత్రలో ఇప్పటి వరకు ఎవరూ ఇలాంటి నిర్ణయం తీసుకుని ఉండరు. త్వరలో ప్రకటిస్తాను. అంటూ పంజాబ్ సీఎం ట్వీట్ చేశారు. పంజాబ్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఘన విజయం సాధించడంతో భగవంత్ మాన్ బుధవారం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మన్ తన ప్రసంగంలో, "పంజాబ్‌లోని తన పార్టీ ప్రభుత్వం నిరుద్యోగం, అవినీతి, రైతుల దుస్థితి వంటి సమస్యలను పరిష్కరించడానికి పని చేస్తుంది. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం చేసిన విధంగా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల పరిస్థితిని మెరుగుపరుస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## వికలాంగునికి వీల్ చైర్ సహాయం



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి మార్చి17:శ్రీ లలితా మెమోరియల్ ఫౌండేషన్ మరియు ది పీఎంపీ అసోసియేషన్ గోకవరం ఏజన్సీ మండలాల ఆధ్వర్యంలో గురువారం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు,పీఎంపీ మండల అధ్యక్షులు పీ చిన్ని సౌజన్యంతో గోకవరం గ్రామానికి చెందిన వికలాంగ వృద్ధునికి స్టీల్ వీల్ చైర్ ను వారి స్వగృహంలో అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు గా విచ్చేసిన గోకవరం సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, వైఎస్సార్సీపీ నాయకులు సుంకర వీరబాబు, కర్రి సూరారెడ్డి లు మాట్లాడుతూ నిరుపేదలకు, వికలాంగులకు పి చిన్ని అందిస్తున్న సేవలు అభినందనీయమని,వైద్య సేవలతో పాటుగా సామాజిక సేవలను అందిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దాడ వెంకన్న దొర, రాయి భద్రం,మాదాసి వీరబాబు పీఎంపీ మండల కార్యదర్శి ఎమ్ నాగేశ్వరరావు,కాసాని వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు వై పవన్ కుమార్,ఫౌండేషన్ కార్యదర్శి గంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల సంక్షేమం ముఖ్యమంత్రి జగన్ ద్వారానే సాధ్యం



సంతనూతలపాడు ప్రజాపాలనప్రతినిధి. దళితుల సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ద్వారానే సాధ్యం అవుతుందని సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర బాబు తెలియజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక్కరే ఒంటిచేత్తో 175 స్థానాలలో 151 మంది ఎమ్మెల్యేలను గెలిపించారని, ఈ ఘనత ఆయనకే దక్కుతుందని సుధాకర బాబు తెలియజేశారు అదేవిధంగా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కోరుకున్న విధంగా రాజ్య సంపద జనాభా దామాషా ప్రకారం ఆయా వర్గాలకు అందిస్తున్నది ఒక్క సీఎం జగన్మోహన్రెడ్డి ఒక్కరే అనేది ఇందుకు నిదర్శనంగా నిలుస్తుందని తెలియజేశారు. జనాభాలో 17.09 శాతం ఉన్న దళితులకు వారి దామాషా ప్రకారం 9వేల228 వందల కోట్ల బడ్జెట్ ను ప్రవేశ పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. మునుపెన్నడూ చేయని విధంగా దళిత సంక్షేమాన్ని ఒక యజ్ఞంలా చేస్తున్నది సీఎం జగన్మోహన్ రెడ్డి అని ఆయన కీర్తించారు. దేశ స్వతంత్రము అనంతరం ఇప్పటివరకు పాలించిన వాళ్ళలోఒక వైఎస్ రాజశేఖరరెడ్డి తప్ప మిగిలిన ఏ ఒక్కరూ దళితుల సంక్షేమం కొరకు చిత్తశుద్ధిగా వ్యవహరించిన దాఖలాలు లేవని తెలియజేశారు. నేడు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయా వర్గాలు అన్ని విధాలుగా ఆర్థికంగా సామాజికంగా సమాజంలో ముందంజలో ఉంటారు అనేదానికి నిదర్శనంగా ఈ బడ్జెట్ నిలుస్తుందని చాటిచెప్పారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో వారి మంత్రులు దళితుల పట్ల ఎంత నిర్లక్ష్యంగా మాట్లాడారో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ తెలుసని దీంతోపాటు చంద్రబాబు దళితులలోఎవరు పుట్టాలని కోరుకుంటారని మా మనోభావాలను దెబ్బతీశారని, అది ఎన్నటికీ మర్చిపోమని సుధాకరబాబు తెలిపారు. మునుపెన్నడూ జరగని విధంగా దళితుల సంక్షేమం ఒక యజ్ఞం లాగా కొనసాగుతుందని దీనికి ఆయా వర్గ ప్రజలందరి తరపున సీఎం జగన్మోహన్రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే సుధాకరబాబు ప్రకటించారు.

# సమ్మక్క సారక్క ను అవమానించిన "చిన్న జీయర్ స్వామి"

## కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి




ఆసిఫాబాద్ జిల్లా మార్చి 17(ప్రజాపాలన, ప్రతినిధి) : అట్టడుగు ప్రజల ఆత్మగౌరవం ప్రతీక సమ్మక్క సారక్కలను అవమానించిన చిన్న జీయర్ స్వామి పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దుర్గం దినకర్ సందర్భంగా మాట్లాడుతూ గతంలో మాంసాహారం తిని వారని అవమానిస్తూ మాట్లాడిన చిన్న జీయర్ నేడు అట్టడుగు ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వాఖ్యలు చేయడం తన అహంభావాన్ని రుజువు చేసుకున్నారని విమర్శించారు. దేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి, తన చెప్పుచేతుల్లో ఉన్నారని రాజ్యాంగాన్ని దిక్కరించి మాట్లాడుతున్నాడని, ఆధ్యాత్మికత ముసుగులో అనేక మందిని అవహేళన చేయడమే కాక అక్రమ ఆస్తులు కూడబెట్టుకుంటూ మోసాలు చేస్తున్నాడని అన్నారు. కుల వ్యవస్థ గురించి కూడా రాజ్యాంగేతర వాక్యాలు చేశాడని, కోట్లాది మంది ప్రజలు సమ్మక్క–సారక్క లను ఎందుకు ఆరాధిస్తారని వాళ్లు దేవతలే కాదని, అడవిలో ఒక సామాన్యమైన వారిని, అలాంటివారికి కోట్లాది రూపాయలు ముడుపులు ఎందుకు సమర్థిస్తున్నారని అవహేళన చేస్తూ చిన జీయర్ స్వామి మాట్లాడారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అండదండలతో దొంగ దేరా బాబాగా మారి భక్తి ముసుగులో దేవుడే కానీ రామానుజుల వంటి వారి విగ్రహం పెట్టి వేల కోట్ల రూపాయలు దోపిడీకి పాల్పడ్డాడని విమర్శించారు. సమ్మక్క సారలమ్మ లను కించపరుస్తూ అవహేళన చేసిన చిన్న జీయర్ స్వామి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని, లేకపోతే తీవ్ర పరిణామాలు ఉ ంటాయని హెచ్చరించారు.

# విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

## పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి 1 లక్ష 91వెయ్యి ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలి




ఆసిఫాబాద్ జిల్లా మార్చి (ప్రజాపాలన, ప్రతినిధి) : రాష్ట్ర బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించారని,1 లక్ష 91, వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని, పిడిఎస్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దుర్వ శ్రీనివాస్, జగజంపుల తిరుపతి,లు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో విద్యారంగానికి కేవలం 6.3 శాతం మాత్రమే నిధులు కేటాయించడాన్ని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా రంగం పట్ల సీఎం కేసీఆర్ ప్రభుత్వం వివక్ష ప్రదర్శిస్తోందని ఉమ్మడి రాష్ట్రంలో విద్యా రంగం, వైద్యరంగం, వివిధ ప్రభుత్వ రంగాన్ని కూడా నిర్వీర్యం చేద్దామని తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విద్యా రంగం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని ఉత్త ప్రగల్భాలు పలికిన కేసీఆర్ ప్రభుత్వం విద్యారంగానికి తక్కువ నిధులు బడ్జెట్లో కేటాయించడం,, ప్రైవేట్ విద్యా రంగాన్ని ప్రోత్సహించడమే అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మన నీళ్లు మన నిధులు నియామకాలు మన రాష్ట్రం ఏర్పడితే సాధ్యమని, నిరుద్యోగ యువతకు ప్రజలకు హామీలు ఇచ్చి కెసిఆర్, ప్రభుత్వం ఏర్పడగానే వాగ్దానాలను విస్మరించారని, ప్రభుత్వ లెక్కల ప్రకారమే 1 లక్ష 91 వేల ఉద్యోగాలు ఖాళీ లాగా ఉన్నప్పటికీ కేవలం 91 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తామనడం ఉద్యోగులను మోసం చేయడమే అన్నారు. వెంటనే 1 లక్షా 91 వేల మంది నిరుద్యోగులకు సంబంధించిన నోటిఫికేషన్లు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు కళ్యాణ్, భాస్కర్, ప్రశాంత్, కార్తీక్,సంతోష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్డీ కొట్లను తొలగించి పేదవారి పొట్ట కొట్టొద్దు




**అఖిలపక్ష నాయకుల డిమాండ్**

బోనకల్, మార్చి 17 ప్రజా పాలన ప్రతినిధి: ఆర్వోబి కింద చిరువ్యాపారులు ఏర్పాటు చేసుకున్న బడ్డీ కొట్లను తొలగించి వారి పొట్ట కొట్టవద్దని అఖిలపక్ష నాయకులు దొండపాటి నాగేశ్వరావు, తోట రామాంజనేయులు, గాలి దుర్గారావు, షేక్ మౌలాలీ, రావుట్ల సత్యనారాయణ అధికారులను కోరారు. మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత 10 ఏళ్లుగా ఆర్వోబి కింద చిరువ్యాపారులు బడ్డీకొట్లను పెట్టుకొని జీవనం సాగిస్తున్నరన్నారు. కొంతమంది బడా వ్యాపారులు కక్షసాధింపు చర్యగా ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబాలకు చెందిన వెనుకబడినతరగతుల వారు తమ కులవృత్తులను చేసుకొని బ్రతుకుతున్నారన్నారు. అధికారులకు ఆర్వోబి కింద పెట్టిన బడ్డీకొట్లను తక్షణమే తొలగించాలని ఆదేశాలు జారీ చేయడం అమానుషమన్నారు. రజకులు, నాయిబ్రహ్మణులకు విద్యుత్ మీటర్లు ఇచ్చి జీవన ఉపాధికి తోడ్పాటునందించిన ప్రభుత్వమే, ఇప్పుడు వాటిని తొలగించడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ట్రాఫిక్ ఏటువంటి ఇబ్బందులు లేకుండా చిరువ్యాపారులు పరిష్కరిస్తారని. హామీ ఇచ్చారు. ఇప్పటికైనా అధికారులు చిరు వ్యాపారుల మొరను ఆలకించి బడ్డీ కొట్లను తొలగించవద్దని, ట్రాఫిక్ అంతరాయం ఏర్పడిన వాటిని తొలగించి, వారికి ప్రత్యామ్నాయ మార్గం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ గుగులోత్ రమేష్, అమరేసి లింగయ్య, శివలనాయక్, బండి వెంకటేశ్వర్లు, రామారావు, లాలయ్య భూసి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో భానుడు భగభగలు..

(మొదటి పేజీ తరువాయి)

చల్లటి గాలులతో వాతావరణం కొంత చల్లగా మారింది. గత రెండు మూడు రోజుల నుంచి రోజు రోజుకు ఎండ వేడిమి పెరిగి పోతుంది. ఈ మధ్య ఉష్ణోగ్రతలు దాదాపు 42 డిగ్రీలు నమోదవుతున్నాయి. రానున్న రోజుల్లో మరింత ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. మరోవైపు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సూర్యుడి ప్రతాపానికి అత్యదిక గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇప్పుడే ఇలా ఉంటే మే నెలలో ఎండ తీవ్రత ఇంకెత విపరీతంగా ఉంటుందో అంటూ జనం ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయ పనుల నిమిత్తం ఆదిలాబాద్ కు వస్తున్న రైతులు ఉదయం 11 లోపే పనులు ముగించుకుని ఇంటి దారి పడుతున్నారు. అటు మంచిర్యాల సింగరేణిలో సూర్యప్రతాపానికి ఓపెన్ కాస్ట్ గని కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ వ్యాప్తంగా ఎండల తీవ్రత పెరిగిపోతుండంతో వైద్య శాఖ ప్రజలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తుంది. ఆదిలాబాద్ లో ఉదయం 10 దాటితే చాలు బయటకి వెళ్లాలంటే జంకుతున్న జనం. ఆదిలాబాద్ , మంచిర్యాల , శ్రీరాంపూర్ , మందమర్రి సింగరేణి ప్రాంతాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. మధ్యాహ్నం 12 తర్వాత విపరీతమైన వేడిగాలులతో జనం విలవిలాడుతున్నారు. సింగరేణి ఓపెన్ కాస్ట్ ల్లో భానుడి ప్రతాపానికి సింగరేణి కార్మికులు అల్లాడిపోతున్నారు.

# కరోనా ఫోర్త్ వేవ్ ఎంట్రీ..

(మొదటి పేజీ తరువాయి)

దేశంలో కోవిడ్ వేవ్‌లకు సంబంధించి ఐఐటీ కాన్పూర్ పరిశోధకులు అంచనా వేయడం ఇది మూడోసారి. ముఖ్యంగా కరోనా థర్డ్‌వేవ్ విషయంలో కొద్ది రోజుల తేడాతో దాదాపు కచ్చితమైన అంచనా వేసింది ఐఐటీ కాన్పూర్ సైంటిస్టులు మాత్రమే. అయితే కరోనా నిబంధనలు పాటిస్తుంటే థర్డ్‌వేవ్‌లో కూడా కేసులు పెద్దగా నమోదు కావని పరిశోధకులు చెబుతున్నారు. కరోనా కట్టడికి మాస్కులు ధరించడం, భౌతిక దూరం, ఇతర నిబంధనలు పాటించడం ముఖ్యమంటున్నారు.

## మజీద్ పునర్నిర్మాణానికి పారితోషకం అందజేత



బెల్లంపల్లి , మార్చి 17 , ప్రజా పాలన ప్రతినిధి:బెల్లంపల్లి నియోజకవర్గంలోని తాండూర్ మండలం మాదారం టౌన్ షిప్ లోని జామ మజీద్ పునర్నిర్మాణం కొరకు జిహెచ్ఎంసి మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియోద్దీన్ , తన తల్లి గారి పేరుమీద పంపించిన 50,000 రూపాయల చెక్కును మంచిర్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ప్రవీణ్ కు పంపగా గురువారం బెల్లంపల్లిలోని తన నివాసంలో జామ మజిద్ పెద్దలకు ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదు లో ఉండి కూడా మాదారం మసీదు నిర్మాణానికి తన వంతు సహాయంగా పారితోషికాన్ని అందించడం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాదారం ముస్లిం మత పెద్దలు, తెరాస నాయకులు కానుగంటి కుమారస్వామి పరిశ రవీశ్వర్, స్థానిక యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన




ఇబ్రహీంపట్నం మార్చి 17 ప్రజా పాలన ప్రతినిధి:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం గ్రామంలో ప్రపంచ క్షయవ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం రోజు జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు క్షయ వ్యాధి నిరలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 2 వారాలకు మించిన దగ్గు, జ్వరం రాత్రిపూట చెమట పట్టడం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం ఇలాంటి లక్షణాలు ఉన్నవారు సమీపంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచిత పరీక్షలు చేయించుకోవాలని కోరడమైనది. వ్యాధి నిర్ధారణ అయినచో ఉచితంగా ఆరు నెలల వరకు మందులు ఇవ్వబడును. చికిత్స సమయంలో రోగికి నిక్షయ్ పోషణ యోజన కింద ప్రతి టీబీ రోగికి ప్రతినెల బ్యాంకు ఖాతాలో 500 రూపాయలు జమ చేయబడును. ఈ కార్యక్రమంలో మండల్ ల్యాబ్ సూపర్వైజర్ భానుచందర్, టీవీ ఎహ్ వి జ్యోతి, ఎల్ టి బి ఐ బాలరాజు, ఆశా వర్కర్ సరిత ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# రక్షణే మనకు - క్రమశిక్షణ

## తొందరపాటుతోనే ప్రమాదాలు: సిమిటార్ ఇన్చార్జ్ విజయ్‌కుమార్



మందమర్రి మార్చి 17 ప్రజాపాలన ప్రతినిది: గనిలోని ప్రతీ ఉద్యోగి విధిగా రక్షణ సూత్రాలను పాటిస్తూ విధులు నిర్వహించడం ద్వారా అది క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తుందని మందమర్రి ఏరియా సిమిటారు డివైజియం విజయ్ కుమార్ అన్నారు. గురువారం ఏరియాలోని కెకె 5 గని పై సేఫ్టి మేనేజ్మెంట్ ప్లాన్ విదానం పై కార్మికులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి అయన ముఖ్యఅధిదిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ కెకె 5 కి రెండు జాతియ అవార్డులు రావడం వెనుక ఉద్యోగుల అదికారుల సమిష్టి కృషి తోనే సాద్యమైందని అన్నారు, ఇటీవల బోస్ట్‌మ్యాస్లైడింగ్ అవార్డు రావడం కూడా ఉద్యోగుల అదికారుల పనితీరుతోనే సాద్యమైందని అన్నారు, విదులు నిర్వహించేటప్పుడు ప్రతీ ఉద్యోగి పని స్థలాలను పక్కా పర్యవేక్షణ చేయాలని ఏమైనా సమస్యలు ఉంటే అందుబాటులో ఉన్న సర్దార్ ఓవర్మెన్ లేదా అండర్ మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు, ఈ కార్యక్రమంలో గని మేనేజర్ భూ శంకరయ్య, రక్షణ అధికారి రవి సంక్షేమ అదికారి విశ్రాంతు గుర్తింపు ప్రాతినిధ్య సంఘం పిట్ కార్యదర్శులు జి బాబు ,తిరుపతి, ఇతర అదికారులు పాల్గొన్నారు.

## ప్రమాద రహిత జిల్లాగా తీర్చి దిద్దాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




ఆసిఫాబాద్ జిల్లా, మార్చి 17 , ప్రజాపాలన, ప్రతినిధి : కేబీ ఆసిఫాబాద్ జిల్లా ను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో రోడ్డు భద్రత కు సంబంధించిన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవితం ఎంతో విలువైనదని అటువంటి దానిపై ప్రజలు శ్రద్ధ వహించాలన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు, కాలేజీలలో యువతకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఇప్పటి నుండి రోడ్డు భద్రతా కార్యక్రమాలు ప్రతి 3 నెలలకు ఒకసారి నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ అడ్మిన్ అచ్చేశ్వర్ రావు జిల్లా రవాణా శాఖ అధికారిని లక్ష్మి, ఈఈ రామ్మోహన్ రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

## ఎర్ర జెండాకు పూర్వవైభవం తీసుకురావాలని జాన్ వెస్లీ పిలుపు




ఇబ్రహీంపట్నం మార్చి 17 ప్రజాపాలన ప్రతినిధి :సిపిఎం పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ సెక్రెటరీ మెంబర్ జాన్ వెస్లీ హాజరయ్యారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీరు ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రజాధనాన్ని కొల్లగొడుతూ కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పే విధంగా చూస్తుందని, కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అవలంబిస్తున్న పని విధానాన్ని ఎండగడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కనీస వేతనం కోసం దేశవ్యాప్తంగా సమ్మెలు మార్చి 28 తేదీన చేయబోతున్నామని ప్రకటించారు. మరోపక్క ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సబ్ ప్లాన్ అమలు చేయలేని కేంద్ర ప్రభుత్వం ఈ నిధులను ఉపయోగించకుండా కార్పొరేట్ సంస్థలనకు కూడా మేలు చేసే విధంగా వ్యవహరిస్తోందని ఆయన తెలిపారు. రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పొందుపరిచిన అంశాలపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు ఖండిస్తూ మరోపక్క భారతదేశ అసంఘటిత కార్మికులను ఐక్యం చేసేందుకు సిపిఎం పార్టీ మార్చి 28న దేశవ్యాప్త పిలుపునిస్తోంది అని వ్యవసాయ కార్మికులు, ఉపాధి హామీ కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. 2 లక్షల 73 వేల ఉద్యోగాలు ఉద్యోగాలు ఖాళీ ఉండగా ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం 93 వేల ఖాళీలను మాత్రమే చూపిస్తూ భర్తీ చేస్తామని చెప్పడం నిరుద్యోగ యువతకు తీరని ద్రోహం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రైతు సమస్యలపై మోది ప్రభుత్వం రాష్ట్రాలకు ఉండే హక్కులను ఆదాయాలను గండి కొడుతూ కేంద్ర ప్రభుత్వం నిరుపేదల పట్ల వివక్షత చూపుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పూర్తి స్థాయిలో అమలు చేయాలి అని, రాష్ట్ర బడ్జెట్లో దళిత బందుకు తక్కువ నిధులు కేటాయించడం వల్ల ఈ పథకం అందరికీ చేరుతుందా? అని సందేహం కలుగుతోందని, కేంద్ర ప్రభుత్వం కూడా 60 లక్షలు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి మొండిచెయ్యి చూపింది అన్నారు.

జిల్లా కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మలపై చిన్న జీయర్ స్వామీజీ చేసిన సంచలన వ్యాఖ్యలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అతని ఆస్తుల మొత్తం ప్రభుత్వం జప్తు చేయాలని సిపిఎం పార్టీ తరఫున డిమాండ్ చేశారు. మరోపక్క ధరణి వెబ్ సైట్ వ్యవసాయ రైతు కుటుంబాలకు నష్టం వాటిల్లే లాగా చేస్తుందని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో 25 వేల పెన్షన్ అప్లికేషన్స్ పెండింగ్లో ఉన్నాయని అందులో వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, వృద్ధులు చాలామంది గత కొన్ని సంవత్సరాలుగా పెన్షన్ కోసమే ఎదురుచూస్తున్నారని వారికి న్యాయం చేకూరే వరకు సిపిఎం పార్టీ అండగా ఉండి పోరాటం చేస్తుందని తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సిపిఎం పార్టీ వల్ల అభివృద్ధి చెందలేదని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు తెలుగుదేశం పార్టీ వీడి టీఆర్ఎస్ పార్టీలోకి వచ్చిన తర్వాత ఇబ్రహీంపట్నం కి ఒరగాబెట్టినది ఏమీ లేదు అని వారు సూటిగా ఎమ్మెల్యేను ప్రశ్నించారు. గత ఎమ్మెల్యే సిపిఎం ఎమ్మెల్యే కొండి గారి రాములు, ఎమ్మెల్యే మస్కూ నరసింహ ఆధ్వర్యంలో నాడు దొరలు దాచుకున్న భూమిని పేదలకు పంచిన ఘనత సీపీఎం పార్టీకి దక్కిందని, సాగర్ రహదారిని ఇబ్రహీంపట్నం నుంచి మాల్ వరకు విస్తరింపజేశారు. నియోజకవర్గంలోని ప్రజలకు త్రాగునీరు అందించడం కొరకు మస్కూ నర్సింహ ఆధ్వర్యంలో అసెంబ్లీ వరకు పాదయాత్ర చేసి త్రాగు నీటి కోసం కృష్ణా జలాలను తెచ్చి పెట్టిన ఘనత సిపిఎం పార్టీకే దక్కిందని తెలిపారు. జిల్లాలో 17 డిగ్రీ కళాశాలలు మంజూరు కోసం పోరాటం చేసి సాధించుకున్న ఘనత సిపిఎం పార్టీకే దక్కిందని తెలిపారు. ఇన్ని అభివృద్ధి పనులు స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కి కనిపించడం లేదా అని సవాల్ విసిరారు.

కార్యవర్గ సభ్యులు పగడాల యాదయ్య మాట్లాడుతూ జిల్లాలో మద్యం ఏరులై పారుతుందని మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఇబ్రహీంపట్నం కి సాగునీరు తీసుకువస్తానని పార్టీ మారి, హెూమాలు యాగాలు చేసి నేడు సాధించింది ఏముంది అని తండ్రి కొడుకులు కబ్జాదారులు గా మరి సీలింగ్, భూములు, అసైన్డ్ భూములు దండుకునే విధంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు కరోనా బారిన పడి మరణిస్తున్న సందర్భంలో కూడా పట్టించుకోలేదని, వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని పేదలకు న్యాయం జరిగే విధంగా అన్ని పార్టీలతో కలిసి పనిచేస్తూ టిఆర్ఎస్ పార్టీని గద్దె దించడమే లక్ష్యంగా పనిచేస్తుందని బడుగు బలహీన వర్గాలను అందరినీ ఏకం చేసి సమ సమాజాన్ని నిర్మిస్తామని భవిష్యత్తులో ఇబ్రహీంపట్నంలో మళ్లీ ఎర్ర జెండా ఎగిరే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కడిగల్లా భాస్కర్, కార్యవర్గ సభ్యులు పగడాల యాదయ్య, సామెల్ మధుసూదన్ రెడ్డి, జగదీష్, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి చేతల్ల జంగయ్య, అబ్దుల్లాపూర్ మెట్టు మండల కార్యదర్శి ఇ. నరసింహ, మంచాల కార్యదర్శి శ్యామ్ సుందర్, యాచారం కార్యదర్శి అలంపల్లి నరసింహ, కందుకూరి జగన్, ఇబ్రహీంపట్నం డివిజన్ సభ్యులు పి. అంజయ్య, డి. కిషన్, ఎల్లేష్, మహిళా నాయకులు ఎల్లమోని సప్న, రంగాపూర్ సర్పంచ్ మమత, ఐద్వా మండల కార్యదర్శి ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం కాంపిటేటివ్ బుక్స్ ఉపయోగించుకోవాలి: చైర్మెన్ కప్పాటి పాండురంగారెడ్డి



ఇబ్రహీంపట్నం మార్చి 17. ప్రజాపాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం శాఖ గ్రంధాలయాన్ని గ్రంథాలయ జిల్లా చైర్మెన్ కప్పాటి పాండురంగారెడ్డి సందర్శిం చారు. ఈ సందర్భంగా పాండు రంగారెడ్డి మాట్లాడుతూ ముందుగా నిరుద్యోగుల అభ్యర్థుల తరపున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలుపుతూ శాఖ గ్రంథాలయంలో నిరుద్యోగుల కోసం అన్ని రకముల మెరుగైన వసతులు కల్పిస్తూ ప్రతి శాఖ గ్రంథాలయంలో నిరుద్యోగులకు అవసరమైన కాంపిటేటివ్ బుక్స్ అందుబాటులో ఉంచడం జరిగిందని, ముఖ్యంగా నియోజకవర్గ హెడ్ క్వాటర్ ఇబ్రహీంపట్నం శాఖ గ్రంథాలయంలో విలువైన కాంపిటీషన్ పుస్తకాలు అందుబాటులో ఉంచడం జరిగిందని ముఖ్యంగా మహిళా నిరుద్యోగుల కోసం ప్రత్యేకంగా ఒక విభాగం ఏర్పాటు చేయడం జరిగింది. అదే మాదిరిగా వివిధ విభాగాలు ఏర్పాటు చేయడం జరిగింది. త్వరలోనే ఇంటర్నెట్ విభాగం కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ కప్పరి శ్రవంతి, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, గ్రంథాలయ పాలకవర్గ సభ్యులు ఏనుగు ఆనంద్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మనోజ్ కుమార్, గ్రంధ పాలకులు కె.యాదయ్య, ఎం.జై హింద్, సిహెచ్. భాస్కర్, జి.శకరయ్య, గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పని ఖతం: ఈటెల

(మొదటి పేజీ తరువాయి)

కార్మిక సంఘాలను రద్దు చేయించిన దుర్మార్గపు సీఎం కేసీఆర్. ఆర్టీసీ, మున్సిపల్ కార్మికులను కేసీఆర్ తొలగించాలన్నప్పుడు నేను అడ్డుపడ్డా. ఎత్తేసిన ధర్నా చౌక్ లో దీక్ష చేసే స్థితికి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్. ఈ దీక్ష ఆరంభం మాత్రమే. మిస్టర్ కేసీఆర్.. నీ పని ఖతం. ఈసారి గెలిచేది బీజేపీ, ఓడేది కేసీఆర్. ఇకపై పల్లెల్లో దీక్షలు పెడతాం. ప్రజల విశ్వాసం కోల్పోయారు కాబట్టే టీఆర్ఎస్ కు పీకేను తెచ్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది. పీకే ఇక్కడ పనికిరాడు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, చైతన్యం మాత్రమే పని చేస్తుంది.

# వృత్తి వైద్యం... ప్రవృత్తి సామాజిక సేవ

**చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు అందెవేసిన చేతి నైపుణ్యం**

**ది లైట్ ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవ**

**పేదలకు అన్నార్థులకు వృద్ధులకు ఉచిత వైద్యం, ఆర్థిక సహకారం**

**ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు ది లైట్ ఫౌండేషన్ వ్యవస్థాకులు తుప్పల ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 17 మార్చి ప్రజాపాలన : చిన్నారుల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడంలో అందెవేసిన చేయి. ఎందరో తల్లిదండ్రుల చిన్నారులను రక్షించడంలో ఆశా జ్యోతిగా వెలుగొందారు. వైద్య వృత్తితో పాటు ది లైట్ ఫౌండేషన్ స్థాపించి సామాజిక సేవలో నిమగ్నమయ్యారు. వికారాబాద్ జిల్లా పరిధిలో గల మోమిన్ పేట్ గ్రామానికి సర్పంచ్ గా సేవలు అందించిన కీ.శే. తుప్ప రామయ్యకు నలుగురు సంతానం. ఆ నలుగురి సంతానంలో చివరి సంతానమే ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు, ది లైట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుప్ప ఆనంద్. మోమిన్ పేట్ లోనే ఎస్సీ వసతి గృహంలో ఉంటూ పదవ తరగతి వరకు, శ్రీ అనంత పద్మనాభ కళాశాలలో ఇంటర్మీడియట్, డిగ్రీ వరకు, గాంధీ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్, వరంగల్ జిల్లాలో కాకతీయ మెడికల్ కళాశాలలో 2002 నుండి 2005 వరకు ఎండి పూర్తి చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తూ వైద్య సేవలు కొనసాగిన్తున్నారు. ప్రస్తుతం వికారాబాద్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ సర్జన్ గా విధులు నిర్వహిస్తున్నారు. 2019 లో ది లైట్ ఫౌండేషన్ సంస్థను స్థాపించి సామాజిక సేవలను ఉధృతం చేస్తున్నారు. సామాజిక సేవలను గుర్తించి అబ్దుల్ కలామ్ అవార్డు రావడం అతని కృషికి తగిన ఫలితం దక్కింది. బీద విద్యార్థులకు, అనాథలకు, వృద్ధులకు ఉచిత కన్సల్టేషన్ తో పాటు మందులు కూడా ఇస్తున్నారు. హైదరాబాద్ లో పెద్ద ఆపరేషన్ల కొరకు ఉచితంగా బస్ చార్జీలు ఇవ్వడం కొసమెరుపు. హైదరాబాద్ లో ఏ ఏ ఆసుత్రుల లో తక్కువ ఖర్చులతో వైద్య చికిత్స అందుతుందో వివరాలను తెలుసుకొని రోగులకు సహాయం చేయడం. అనాథ పిల్లలకు బట్టలు, దుప్పట్లు, వైద్య సహాయం చేస్తున్నామని వైద్యులు తుప్ప ఆనంద్ అన్నారు.

క్రీడలను ప్రోత్సహించడమే లక్ష్యం :

గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులను గుర్తించి, ప్రోత్సహించి మెరుగైన నైపుణ్య వంతులుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.

మూఢనమ్మకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం :

మూఢనమ్మకాలను గుడ్డిగా నమ్మి మోసపోకూడదని ప్రజలకు అవగాహన కల్పించడం. మూఢనమ్మకాలను పూర్తిగా నిర్మూలించేందుకే కృషి చేస్తున్నామని వివరించారు.

## దివ్యాంగులు, అనాథ బాలల సంరక్షణ బాధ్యతగా భావించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**



మంచిర్యాల బ్యూరో, మార్చ్ 17, ప్రజాపాలన :దివ్యాంగులు, అనాథ బాలల సంరక్షణ బాధ్యతగా భావించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. గురువారం తన సోదరుడు ఆదిలాబాద్ రాజన్న మండల అధికారిగా పని చేసిన అశోకుమార్ జ్ఞాపకార్థం జిల్లా కేంద్రంలోని ఏకలవ్య ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు బియ్యం, నూనె ఇవ్వడంతో పాటు తెలంగాణ మానసిక దివ్యాంగులు, అనాథల కేంద్రంలోని పిల్లలకు, కల్వరి ఆశ్రమంలోని వృద్ధులు, మానసిక దివ్యాంగులకు ఆహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు, అనాథ బాలలు, వృద్ధులు, మానసిక దివ్యాంగులకు మానవతా దృక్పథంతో సాధ్యమైనంత సహాయ పడాలని, వారి సంరక్షణ మనందరి బాధ్యతగా భావించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన దళితులకు దళిత బంధు పథకం అందించాలి

## బిజెపి మండల నాయకులు గోగు సురేందర్ డిమాండ్




బెల్లంపల్లి మార్చి 17 ప్రజాపాలన ప్రతినిధి: దళిత బంధు పథకం లో అర్హు లైన దళితులకు మాత్రమే అందించాలని ని రాజకీయ నాయకుల అనుచరులకు, చుట్టాలకు, అందించడం కాదని బిజెపి నాయకుడు గోగు సురేందర్ అన్నారు. గురువారం నాడు బెల్లంపల్లి పట్టణంలోని బాబు క్యాంపు ప్రెస్మక్లబ్లో ఆయన మాట్లాడారు, స్థానిక ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య దళిత బంధు పథకాన్ని తన అనుచరులకు, చుట్టాలకు, అడుగులకు మడుగులొత్తే వారికి దళిత బంధు పథకం ఇస్తూ దాని నిర్వచనాన్నే మార్చేశారని ఆయన అన్నారు. దళిత బంధు పథకం దుర్గం చిన్నయ్య కుటుంబ బందా, టిఆర్ఎస్ బందా, లేదా ఆయనకు అడుగులకు మడుగులొత్తే చెంచాల బందా, అని తీవ్రంగా దుయ్యబట్టారు. నేన్నెల మండలం లోని కొత్తూరు లో తన అనుచరులకు 24 మందికి ఇచ్చారని, నేన్నేల మండలంలో తన బంధువు ఒకరికి ఇచ్చారని, ఆవడం గ్రామంలో లో ఒకరికి ఇచ్చారని, ఇవన్నీ ఆయన కుటుంబ సభ్యులకు, పార్టీ కార్యకర్తలకు, మాత్రమే ఇచ్చారని, ఇతరులు ఎంతోమంది దళితులు ఉన్న ఎవరికి ఇవ్వలేదని, దళిత బంధు పథకం బెల్లంపల్లి నియోజకవర్గం లో దుర్వినియోగం అవుతోందని, అర్హులైన పేద ప్రజలకు దళితులకు అందే విధంగా చూడాలని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చర్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. దళిత బంధు పథకం ఆర్థికంగా వెనుకబడిన దళితులకు ఇస్తే బాగుంటుందని దళిత ద్రోహి దుర్గం చిన్నయ్య, తన వాళ్లకు, బంధువులకు, ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు. రెండుసార్లు గెలిచిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నియోజకవర్గంలోని తన సొంత గ్రామమైన జెండా వెంకటాపూర్ లో కనీసం రహదారి సౌకర్యం కల్పించలేదని, మిషన్ భగీరథ ద్వారా వచ్చే నల్లాల ను కూడా వేయించ లేక పోయారని, ఇలా కూటిలో రాయినితీయనోడు, ఏట్లో రాయి ఎలా తీస్తారని అన్నాడు. ఉత్తర ప్రగల్బాలు పలుకుతూ బెల్లంపల్లి ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న అనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా ఎంపిక చేసిన దళిత బంధు లిస్టును రద్దు చేసి అర్హులైన వారిని ఎంపిక చేసి అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.
ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, Rs 1,000/-
2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, Rs 1,000/-
3. గోగులముడి మరియన్న, హైదరాబాద్ Rs 1,000/-
4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ Rs 2,000/-
5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి (తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ కీర్తిశేషులు శ్రీపాద రావు జ్ఞాపకార్థం) Rs 50,000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9110795033

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 18, మార్చి 2022


## పనితీరుకు అద్దంపట్టిన ఫలితాలివి!

బీజేపీఇటీవలి కాలంలో ఎన్నికలలో సుస్థిర విజయాలను సాధిస్తూ వస్తున్నది. ఇందుకు కొన్ని అంశాలు ప్రముఖంగా కనిపిస్తున్నాయి. మొదటిది మోదీ ఫ్యాక్టర్. సాటిలేని ప్రజాదరణ మోదీ సొంతం. సహజంగా ఉండే ప్రభుత్వ వ్యతిరేకతను అధిగమిస్తూ ప్రతి ఎన్నికల్లో పార్టీని భుజస్కందాలపై మోసే బాహుబలిగా మోదీ ఆవిర్భవించారు. మోదీకి ఉన్న ఆదరణ కేవలం వ్యక్తిగత ఆకర్షణతో వచ్చింది కాదు. సుపరిపాలన, సానుకూల రాజకీయాలతో వచ్చింది. ఏడేళ్ల పాలనలో మోదీ ప్రవేశపెట్టిన పథకాలు, చేపట్టిన కార్యక్రమాలు అన్ని వర్గాలకు– ముఖ్యంగా మహిళలు, యువత, అణగారిన వర్గాలు, ఎస్సీ, ఎస్టీలకు– విశేష ప్రయోజనాన్ని చేకూర్చాయి. ఈ పథకాల లబ్ధిదారులు కోట్లల్లో ఉన్నారు. వీరి గళమే ఎన్నికల ఫలితాల్లో ప్రతిధ్వనిస్తోంది.మోదీ ప్రజల ఆకలిదప్పులు తీర్చడం మాత్రమే కాదు, వారి పిల్లల చదువులను, పెద్దల ఆరోగ్య సంరక్షణనూ పట్టించుకుంటున్నారు. మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా మోదీ నేరుగా ప్రజలతో సంభాషిస్తున్నారు. ప్రజలు చెప్పింది వింటున్నారు. ప్రజలతో పాలనాపరంగా, రాజకీయంగా, వ్యక్తిగతంగా అనుసంధానమై ఉన్నారు. మోదీ ఈ వైఖరే రానున్న చాలా సంవత్సరాల వరకు బీజేపీ విజయానికి దోహదం చేసే అంశం కానున్నది.బీజేపీని బలోపేతం చేసిన మరో ముఖ్యమైన అంశం సంస్థాగత నిర్మాణం. 2014 పార్లమెంటు ఎన్నికల నుంచి పార్టీ సంస్థాగతంగా పటిష్టమవుతూ వస్తోంది. ఈ ఘనత అమిత్ షాకే దక్కుతుంది. ఆయన నేతృత్వంలో నేను ప్రధాన కార్యదర్శిగా పని చేయడంతో వారిని దగ్గరి నుంచి పరిశీలించే అవకాశం దక్కింది. పార్టీ విస్తరణ కోసం అమిత్ షా అవిశ్రాంతంగా కృషి చేశారు. ఇవాళ పార్టీ యూపీ, ఉత్తరాఖండ్, మణిపూర్, గోవాలలో అద్భుత విజయం సాధించిందన్నా, సొంతంగా మెజారిటీ సాధించిందన్నా దానికి కారణం పోలింగ్ బూత్ స్థాయి వరకు బీజేపీకి ఉన్న విస్తృతమైన సంస్థాగత నిర్మాణం.మూడవ అంశం, బీజేపీ సాంస్కృతిక జాతీయవాద రాజకీయ సిద్ధాంతం. ఈ సిద్ధాంతాన్ని విమర్శకులు ద్వేషంగాను, మెజారిటీవాదంగాను చిత్రీకరించారు. హిందూత్వ గుర్తింపుతో భారతదేశం 'ముందు హిందువులే' అన్న దేశంగా మారుతున్నదని వారు విలపిస్తున్నారు. హిందుత్వ లేదా సాంస్కృతిక జాతీయవాదం మెజారిటీవాదమో, ద్వేషపూరితమో కాదు. ఇది భారతదేశ సర్వోత్కృష్టమైన నాగరికత ఆత్మ. ఇది భారతీయులను మమేకం చేస్తుంది, వారికి ఒక గుర్తింపునిస్తుంది.


తిలక్, గాంధీ వంటి నాయకులు భారతీయ సంస్కృతి అంతరాత్మను బాగా అర్థం చేసుకున్నారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో దీనిని సమర్థంగా వినియోగించుకున్నారు. దీనిపట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన జిన్నా కాంగ్రెసును హిందూ మతతత్వ పార్టీగా ముద్రించారు. దీనిని నెహ్రూ సైతం వ్యతిరేకించారు. కానీ అతని కుమార్తె భిన్నంగా వ్యవహరించారు. మోదీ దేవాలయ సందర్శనలను 'మతపరమైనది'గా భావించేవారు ఇందిరా గాంధీ దేవాలయాలను, సాధువులను క్రమం తప్పకుండా సందర్శించారనే విషయాన్ని తేలిగ్గా మరచిపోతారు. వివాదాస్పద గురువు ధీరేంద్ర బ్రహ్మచారితో ఆమె సాన్నిహిత్యం, దేవ్రాహ బాబాను సందర్శించడం, రుద్రాక్ష మాల వంటి మతపర చిహ్నాలను ప్రదర్శించడం వంటివన్నీ అందరికీ తెలిసినవే. గత ప్రధానమంత్రులు పి.వి.నరసింహారావు, దేవెగౌడ కూడా తమ మతాచారాలను దాచుకోలేదు. ఆ రోజుల్లో ఇంత విస్తృతమైన మీడియా లేదు. ప్రతికూల మేధోవాదం కూడా లేదు.బీజేపీకి ఉన్న ఈ సానుకూలతలు ఇతర ప్రతిపక్ష పార్టీలను కలవరపెడుతున్నాయి. బీజేపీకి బలం చేకూరుస్తున్న ఈ అంశాలు నాయకత్వం, పార్టీ సంస్థాగత నిర్మాణం, సిద్ధాంతాలను ఎదుర్కోవడం ప్రతిపక్షాలకు చాలా కష్టంగా ఉంది. కొందరు మంత్రాలు పఠించడం ద్వారా, జంధ్యాన్ని ధరించడం ద్వారా బీజేపీ బలాన్ని అణచివేసేందుకు ప్రయత్నించారు. కానీ అసలు ఎవరో నకిలీ ఎవరో ప్రజలకు తెలుసు. మేలిమి బంగారం అందుబాటులో ఉన్నప్పుడు కల్తీ బంగారం ఎవరికి కావాలి? ఇప్పుడు ప్రతిపక్షానికి ఒకే ఒక్క అవకాశం కనిపిస్తుంది... అది రాష్ట్ర నాయకత్వం. కానీ మంచి ట్రాక్ రికార్డు, అవినీతి ఆరోపణలు లేని, పరిపాలన దక్షత ఉన్న నాయకులను ముందుపెట్టడం ద్వారా బీజేపీ ఈ ఆశలపైనా నీళ్లు చల్లింది. మోదీ 'డబుల్ ఇంజన్' అభివృద్ధి అనేది కేవలం నినాదానికే పరిమితం కాదు. అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు ముఖ్యమంత్రుల పనితీరును మెరుగుపర్చే ప్రయత్నం.సుపరిపాలన అందించిన చోట ఫలితాలు బీజేపీకి అనుకూలంగా వచ్చాయి. యూపీలో యోగి విషయమే తీసుకుందాం. కాషాయ వస్త్రధారి అయిన యోగిని చాలామంది అపహాస్యం చేశారు. కానీ ఈ ఐదేళ్ల పాలనలో స్వచ్ఛమైన నాయకుడిగా, సమర్థవంతమైన పరిపాలనాదక్షుడిగా, అభివృద్ధి కేంద్రిత, ప్రజానుకూల ముఖ్యమంత్రిగా నిరూపించుకున్నాడు. మై మోదీ యోగీ డబుల్ ఇంజిన్ ముందు, అఖిలేష్ పాతకాలపు మై ముస్లిం యాదవ్ రాజకీయాలకు అవకాశం లేదు.అనేక భౌగోళిక, రాజకీయ, శాంతిభద్రతల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న మారుమూల ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించదలిచాను. 2017లో 21సీట్లు గెలుచుకుని, మిత్రపక్షాలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి అందరినీ ఆశ్చర్యపరిచేంత వరకు ఈ రాష్ట్రంలో బీజేపీకి స్థిరమైన ఉనికే లేదు. గత ఐదేళ్లలో సీఎం బీరెన్ సింగ్ తన శక్తి, విశ్వసనీయతే పెట్టుబడిగా రాష్ట్రాన్ని పీడిస్తున్న సమస్యలను పరిష్కరించడంలో విశేష కృషి చేశారు. కొండ లోయ అన్న విభజనకు ముగింపు పలికారు. అన్ని తెగలను (నాగా, కుకీ, మైతేయి) సమాన భాగస్వాములను చేసారు. పొరుగు రాష్ట్రమైన నాగాలాండ్‌తో మంచి సంబంధాలను ఏర్పరచుకున్నారు. తద్వారా రాష్ట్రాన్ని దిగ్బంధించే సమస్యలు ఉత్పన్నం కాకుండా చూసుకున్నారు. తొలిసారి నాగాలాండ్, మణిపూర్ ముఖ్యమంత్రులు ఇంపాల్‌లో అధికారిక సమావేశం నిర్వహించారు. ఫలితంగా మణిపూర్‌లో బీజేపీ పూర్తి మెజారిటీతో అధికారాన్ని నిలబెట్టుకుంది.పైన పేర్కొన్న అంశాలు బీజేపీని తిరుగులేని రాజకీయ శక్తిగా మార్చాయి. మోదీ చేపట్టిన సరికొత్త పనితీరు రాజకీయాలు భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో ప్రతిపక్ష ప్రభుత్వాలకు గట్టి పరీక్ష పెట్టబోతున్నాయి. దీనిని కొందరు విమర్శిస్తున్నారు. కానీ ఇది వాస్తవానికి భారత రాజకీయాల్లో జవాబుదారీతనంతో కూడిన ప్రజాస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుంది. ప్రతిపక్షాల వైఫల్యాన్ని ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేయడంగా అభివర్ణించడం మేధో దివాళాకోరుతనానికి నిదర్శనం. ఆ ప్రమాణాల ప్రకారం చూస్తే నెహ్రూ పాలనా కాలాన్ని అత్యంత నిరంకుశ పాలనగా పిలవాలి. నేడు బీజేపీ ఉన్నంత పటిష్టంగా స్వాతంత్ర్యం వచ్చిన తొలి దశాబ్దాల్లో కాంగ్రెస్ ఉంది. చిన్న పార్టీలు ఏకతాటిపైకి వచ్చి కాంగ్రెస్‌కు దీటైన సవాలు విసిరేందుకు దశాబ్దాలు పట్టింది. ఇప్పుడు బీజేపీని సవాలు చేసేందుకు ఇతర పార్టీలకూ సమయం పడుతుంది.కానీ అప్పటికి, ఇప్పటికి మధ్య ఒక గుణాత్మక వ్యత్యాసం ఉంది. మోదీ భారత రాజకీయ ప్రమాణాలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లారు. అవకాశవాద పొత్తులు ఇక పని చేయవు. అధికార పక్షానికయినా, ప్రతిపక్షానికయినా పనితీరు, ఉద్దేశాలు భవిష్యత్ ఎన్నికల ఫలితాలను నిర్దేశించనున్నాయి. నైతికత, ప్రజాస్వామ్యం లాంటి అందమైన పదజాలంతో విమర్శించే బదులు మేధావులు 'కుటుంబం కోసం' కాకుండా, 'ప్రజల కోసం' పనితీరు ఆధారంగా విశ్వసనీయ రాజకీయాలను ప్రోత్సహించాలి.

# 'కుడి' వాదపు సుడిగుండంలో ఉక్కిరిబిక్కిరి!




'లౌకిక వాదపు ఉక్కపోత' అన్నాడు ఒక మిత్రుడు. మంచి పదప్రయోగం. మొన్నటి ఎన్నికల్లో, ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లో జనం బిజెపి మీద అంత అభిమానం చూపించడానికి కారణం, ఆ ఉక్కపోతను అధిగమించే ప్రయత్నమేనని ఆ మిత్రుడు అనుకుంటున్నారు. భారతీయ జనతాపార్టీ ప్రధాన భాగస్వామిగా మునుపు కూడా ప్రభుత్వాలు ఏర్పడ్డాయి కానీ, 2014లో నరేంద్రమోదీ మొదటిసారి ప్రధాని అయినదగ్గర నుంచే కొత్త చరిత్ర మొదలయిందని, అంతకు ముందు ఆరున్నర దశాబ్దాలు రాజ్యం చెలాయించిన ఉదార, లౌకిక, వామపక్ష, దేశభక్తరాహిత్య వాదాలన్నీ తోకముడిచి, కుడి వాద ఆలోచనావిధానానికి కాలం మారిందని వాళ్లూ వీళ్లూ అందరూ అంగీకరిస్తున్నారు. ఏదీ ఒక్కరోజులో, ఆకస్మికంగా మారదు, క్రమపరిణామమేదో నేపథ్యంగా ఉంటుంది నిజమే కానీ, జనామోదాన్నీ, అంగ అర్థ బలాల్నీ, ఉద్వేగశీలతనీ మేళవించి భావ వాతావరణాన్ని, తీవ్రంగా మార్చే ప్రయత్నం మాత్రం ఈ ఏడేళ్లలోనే బలంగా జరుగుతోంది. అందుకే, సుప్రసిద్ధ చరిత్రకారిణి కంగనా రనౌత్ భారతదేశానికి 2014లోనే స్వాతంత్ర్యం వచ్చిందని అభిప్రాయ పడి ఉంటారు. విప్లవాలలో అయినా, యుద్ధాలలో అయినా, ఎన్నికలలో అయినా గెలిచిన పక్షాలు తమకు విశ్వసనీయతను, న్యాయబద్ధతను ఇచ్చే చరిత్రను రాసుకోవడం సహజం. కానీ, ఇప్పుడు రచనలో ఉన్న చరిత్ర, కేవలం అందుకోసమే కాదు, భవిష్యత్ పరిణామాలకు ప్రాతిపదికను కల్పించడానికి కూడా నిర్మిస్తున్నది. గతాన్ని, తాను తప్ప మిగిలిన శక్తులను కలగాపులగం చేసి, కొత్త కార్యకారణాలను నిర్వచిస్తున్నది. గతంలో ప్రభుత్వాల పాలనలోనో, సమాజంలోనో నిజంగా కానీ, బూటకంగా కానీ ఉండిన మంచి విలువలన్నిటినీ దోషులుగా బోనులో నిలబెట్టి, ఇప్పటి చీకటినే వెలుతురుగా భ్రమింపజేస్తున్నది. లౌకికవాదం నిజంగా అంత ఊపిరాడకుండా చేస్తున్నదా? అన్న ప్రశ్న వేసుకునే ముందు, అసలు లౌకికవాదం మన దేశంలో అమలులో ఉన్నదా అన్న ప్రశ్న రావాలి. మన దేశంలో సోషలిజం విఫలమయింది అని ఎవరైనా అంటే, ఎప్పుడైనా మన దేశంలో సోషలిజం ఏర్పడిందా అన్న సందేహం కలగాలి. లౌకికవాదంలో తమకు విశ్వాసం ఉన్నదని చెప్పుకునే ప్రభుత్వాలు, ఎప్పుడూ పరిపాలననుంచి మతాన్ని దూరంగా ఉంచలేదు. రాజకీయాలలో మతాన్ని వాడుకోకుండా ఉండలేదు. విద్యను కూడా మతరహితం చేయలేదు. మైనారిటీల సంక్షేమం కోసం కొన్ని మాటవరస చర్యలు తీసుకోవడం లౌకికవాదం ఎట్లా అవుతుంది? ఆ అరకొర సంక్షేమమవే గిట్టనివారు, దేశాన్నంతా మైనారిటీలకు దోచిపెడుతున్నట్టు గగ్గోలు పెట్టడం, ఆ హడావిడికి కలవరపడి మెజారిటీ మతస్థుల మనోభావాలను కూడా రంజింపజేయడానికి ప్రయత్నాలు చేయడం, ఇదే కదా స్వాతంత్ర్యానంతర దశాబ్దాల చరిత్ర. అవసరమైనప్పుడల్లా, కాంగ్రెస్ ఆర్ఎస్ఎస్ కలసే పనిచేశాయి. జాతీయవాదాన్ని, మత జాతీయతను పెంచిపోషించడానికి రెండు సంస్థలూ పరస్పరం సహకరించుకున్నాయి. ఏ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు వేదమంత్రాలు లేకుండా జరిగాయి? కులచిహ్నాలు, మత చిహ్నాలు ధరించకుండా సంచరిస్తున్న లౌకిక స్థలాలు ఏవి? ఇక, లౌకికవాదం ఉక్కపోయించింది ఎక్కడ? మెజారిటీ సమాజంలోని సకల రుగ్మతలూ సమసిపోయినట్టు, కుల మత అంతరాలే లేనట్టు, స్త్రీలకు అర్ధరాజ్యం రాసిచ్చినట్టు భావించుకుని, మైనారిటీల తలాక్ విడాకులకు, హిజాబ్ అభివృద్ధి నిరోధకతకు ఉక్కిరిబిక్కిరి కావడం ఆశ్చర్యం కలిగిస్తుంది.లౌకికవాదానికి చిరునామా అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ, తాను తప్పు చేసిందా, ఒప్పు చేసిందా, లేదా బిజెపి తప్పు చేస్తోందా చెప్పదు. దానికి ఇప్పుడు 'హిందూత్వ' ఓట్లు కూడా కావాలి. మైనారిటీలతో కానీ, వారి ప్రాతినిధ్య పార్టీలతో కూడా ఎటువంటి బహిరంగ సంబంధం కనబడకూడదు. ఇక, లౌకికవాదాన్ని తమ పద్ధతిలో అర్థం చేసుకునే కమ్యూనిస్టులు, నిజంగానే తాము విఫలమయ్యామేమో, ఉక్కపోయిస్తున్నామేమో అని ఆలోచనలో పడ్డారు. మేం నాస్తికులము కాదు, స్వాములైనా సరే దేవుళ్లైనా సరే దర్శనాలు చేసుకుంటాము అని 'హిందూ' ఓట్ల కోసం తంటాలు పడుతున్నారు. ఉదారవాదులుగా కూడా మిగలడానికి సంకోచించే స్థితిలో ఉన్న ఎన్నికల కమ్యూనిస్టులను చూస్తే, చరిత్రకే జాలి కలుగుతుంది. ఎన్నికలలో మాత్రమే కాదు, నరేంద్రమోదీ భావజాల సర్జికల్ స్ట్రయిక్స్‌లో మరింతగా అణగారిపోతున్న రాజకీయ శక్తులను చూస్తే, ఈ ఏకఛత్రాధిపత్యం సుదీర్ఘమనిపిస్తుంది. పెట్టుబడిదారీ విధానంలోనే మిశ్రమ ఆర్థిక విధానం ఒక పద్ధతి. ఆరంభదశలో ఉన్న వ్యాపార సమాజంలో పెట్టుబడి పెట్టగల వ్యక్తులు, సంస్థలు పరిమితంగా ఉంటారు కాబట్టి, ప్రభుత్వాలే రంగంలోకి దిగి రకరకాల ఉత్పాదక సంస్థలను ఏర్పరుస్తాయి. అదొక సోషలిజం అయినట్టు, అది విఫలమై, ఆర్థిక సంస్కరణలు వచ్చినట్టు ఒక కథనం వ్యాపింపజేశారు. సరే, రష్యాలోనో, చైనాలోనో, వియత్నాంలో వర్తమాన సమస్యలకు కమ్యూనిస్టు పార్టీలను, సోషలిజాన్ని నిందిస్తే, ఒక అర్థముంది. కానీ, భారతదేశంలో సంక్షోభాలకు కూడా సోషలిజం కారణమా? బిజెపి, దాని పూర్వ రూపం జనసంఘం, తదితర మితవాద పక్షాలు మినహా, తక్కిన మధ్యేవాద రాజకీయపక్షాలన్నీ సోషలిస్టులూ కమ్యూనిస్టులేనా? పీవీ నరసింహారావూ మన్మోహన్ సింగ్ పాలనా కూడా సోషలిస్టు పాలనేనా? మన దేశంలోనే కాదు, అమెరికాలో కూడా వామపక్షమే సర్వరోగ కారణమనడం ఫ్యాషన్ అయిపోయింది. ప్రపంచం అంతా, విప్లవవాదాన్ని, సమానత్వ వాదాన్ని, పర్యావరణవాదాన్ని, ఉదారవాదాన్ని, సంక్షేమవాదాన్ని ఒకే గాటన కట్టి నిందించడం అలవాటయింది. ప్రజలు విశ్వసించేదే సత్యం అని సూత్రీకరించిన మితవాద మీడియా సిద్ధాంతి రోజర్ ఐల్స్, ఫాక్స్ చానెల్ ద్వారా తీవ్రఛాందసవాద, తీవ్రవాదరైటిస్టు వార్తా ప్రసారాలను ప్రారంభించాడు. తనది కూడా నిష్పక్షపాతమేనని, తక్కిన మీడియా అంతా లెఫ్ట్ పక్కన ఉన్నది కాబట్టి, తాను దాన్ని సమతుల్యం చేస్తున్నానని సమర్థించుకున్నాడు. అర్నబ్ గోస్వామి తరహా జర్నలిస్టులకు అతనే ఆద్యుడు. అమలులో లేని విలువ అమలులో ఉన్నట్టు చెప్పి, సమస్యలకు కారణంగా దాన్ని చూపించడం ఒక చమత్కారమైతే, ఆ నేరారోపణను ఖండించడానికి కానీ, ఆ విలువ పక్షాన మాట్లాడడానికి ఎవరూ లేకపోవడం మరొక ఆశ్చర్యం. తాము విశ్వసించని విలువను తమకు ఆపాదిస్తే దాన్ని కాదనడానికి కూడా గొంతుపెగలకపోవడం మరొక విచిత్రం. కాంగ్రెస్ పార్టీ లౌకికవాదం, సోషలిజం వంటివాటిని ఏదో పద్ధతిలో తన విలువలుగా చెప్పుకుంటూ వచ్చింది. ఆ గతాన్ని గర్వంగా సొంతం చేసుకోవడం కానీ, వర్తమానంలో వాటి కొనసాగింపును కోరుకోవడం కానీ చేయలేని దుస్థితిలో ఉన్నది. కశ్మీర్‌లో వేర్పాటు కోసం కానీ, స్వతంత్రం కోసం కానీ 30ఏళ్ల కింద మరోసారి రగిలిన మిలిటెన్సీని కాంగ్రెస్ పార్టీ ఏ రకంగానూ సమర్థించలేదు. నెహ్రూ కాలం నుంచి తాము మోసానికి, నమ్మకద్రోహానికి గురయ్యామని కశ్మీరీ ప్రజలు భావిస్తారు కూడా. మిలిటెంట్ నాయకులు కూడా ఎన్నికలలో పాల్గొని, ప్రజాస్వామిక పద్ధతులను పరీక్షించాలని ప్రయత్నించినప్పుడు, రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నారు. ఆ ఎన్నికలలో కేంద్రం అండతో జరిగిన రిగ్గింగ్ అనంతరమే, మిలిటెంట్ ఉద్యమం ఉధృతమైంది. బిజెపి ఒత్తిడితో విపిసింగ్ నియమించిన జగ్‌మోహన్‌ను కాంగ్రెస్ కూడా కొనసాగించింది. ఒక పక్క రాజకీయ ప్రక్రియ, మరొక పక్క అణచివేత అన్న విధానాన్నే మన్మోహన్ ప్రభుత్వం కూడా అనుసరించింది. 370 రద్దు వంటి తీవ్ర నిర్ణయాలను తీసుకో వడానికి కాంగ్రెస్ సంకోచించి ఉండవచ్చును కానీ, కశ్మీర్‌లో మిలిటెంట్ సంస్థలను, ఉద్యమాలను అణచివేయడంలో కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల మధ్య తేడా ఏమీ లేదు. మరి కశ్మీర్ విషయంపై తనను బోనెక్కిస్తుంటే కాంగ్రెస్ ఎందుకు నిస్సహాయంగా ఉండిపోయింది? కశ్మీర్ విషయంలో మోదీ ప్రభుత్వం స్థిరపరచిన కథనాన్ని వ్యతిరేకిస్తున్నట్టయితే కాంగ్రెస్ బాహాటంగా ఎందుకు ఆ పనిచేయదు? కశ్మీర్ లోయలోని ప్రజలు పరాయిగా మారకుండా చూడడానికి కాంగ్రెస్ రాజకీయవిధానం సాపేక్షంగా ఉదారంగా ఉన్నదనుకుందాం. ఆ ఉదారతను ఎందుకు కాంగ్రెస్ ప్రకటించుకోదు? ప్రచారం చేసుకోదు? అంటే, కశ్మీర్ ప్రజలకు అనుకూలంగా ఉన్నామని చెప్పుకున్నా నష్టమే, లేదూ, మేమూ బాగా అణచివేశాము అని చెప్పుకోవాలన్నా భయమే. ఎటువంటి నిబద్ధతా లేని డొల్లతనంలో కూరుకుపోయిన కాంగ్రెస్, అసహాయంగా తనమీద పడే అపవాదులను మాత్రం భరిస్తూ ఉండక తప్పదు. కాంగ్రెస్‌కో, దారిమరచిన కమ్యూనిస్టులకో ఈ దుస్థితి అనివార్యం కావచ్చు, అందుకు పెద్దగా చింతించవలసింది కూడా లేదు. కానీ, ప్రజలకు, ప్రగతికి అవసరమైన విలువలకు ప్రతినిధులుగా నిలువవలసినవారందరూ నిరుత్తరులయ్యారా? మంచి అంతా చాదస్తమౌ, మూర?త్వమో, ఉక్కపోతో, వెనుకబాటో అని స్థిరపడుతున్నప్పుడు, ఏమి చెప్పాలో ఎట్లా చెప్పాలో ఎక్కడ మారాలో ఏమి చేయాలో తెలియని అగమ్యగోచరతలో పడిపోయారా?

## కరోనా పుండు మీద కారం చల్లే యుద్ధం!



రష్యా–ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచ దేశాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. కరోనా వల్ల కుదేలైన ఆర్థిక రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టనుంది. మన దేశంలో కరోనా రాకముందు నుంచే ఆర్థిక వ్యవస్థ సరిగా లేదు. నిరుద్యోగం ప్రబలి ఉంది. ప్రగతి వేగం తగ్గింది. అదనంగా వచ్చిన కరోనా విలయం వల్ల లక్షలాది మంది కొత్తగా పేదరికంలోకి జారిపోయారు. ఎక్కువమందికి ఉపాధి కల్పించే ఇన్‌ఫార్మల్ ఆర్థిక రంగం తీవ్ర ఒడిదుడుకులకు లోనైంది. ఉపాధి అవకాశాలు తగ్గడమే కాకుండా ఉన్న ఉద్యోగాలు పోయాయి. ఇలాంటి సమయంలో రష్యా–ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచం మీద పిడుగులా పడింది. ఇప్పటికే తీవ్ర నష్టం కలుగజేసింది. మరింత నష్టం వైపు ప్రపంచాన్ని నెట్టుతూ కొనసాగుతోంది. రష్యాపై ఆర్థిక ఆంక్షల వల్ల అటు రూబుల్ పతనమవ్వడమే కాకుండా క్రూడాయిల్ ధరలు, గ్యాస్ ధరలు రికార్డు స్థాయిలో పెరిగిపోతున్నాయి. ఆయా దేశాలపై భారత్ వంటనూనెల కోసం విపరీతంగా ఆధారపడడం వల్ల వాటి ధరలకు రెక్కలొస్తున్నాయి. రానున్న రోజుల్లో ఇంధనం, వంటనూనెల ధరలు పెరిగి ద్రవ్యోల్బణం పెరగక తప్పదు. ప్రభుత్వం వాటి భారాన్ని అలాగే ప్రజలకు బదిలీ చేద్దామని భావించకుండా ఊరట ఇవ్వాలి. సంపన్నులకు కొంత మేరకు సర్‌ఛార్జీలు విధించి అయినా సామాన్య ప్రజలపై భారం తగ్గించాలి.

## అన్నదాతకు అన్యాయం తగదు



గ్రీన్‌ఫీల్డ్ రోడ్ల నిర్మాణానికి అవసరమైన భూసేకరణకు తమ ఇష్టారీతిన నష్టపరిహారం ఇస్తామనటం సరికాదు. ఒక స్వతంత్ర న్యాయవ్యవస్థను ఏర్పాటు చేసి, సమగ్ర విచారణ అనంతరమే నష్టపరిహారం ప్రకటించితే అన్నదాతలకు రక్షణ కల్పించినట్లవుతుంది. ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయ నిర్మాణానికి సేకరించిన భూమికి ఎకరా కోటి రూపాయలు చెల్లించిన ప్రభుత్వం (ఏ చట్ట ప్రకారం చెల్లించారో వివరించలేదు) జాతీయ రహదారులకు సేకరించిన భూమికి ఎకరా 10 నుండి 25 లక్షల ధనం చెల్లిస్తామనటం ధర్మంకాదు. అన్నదాతలను బిచ్చగాళ్ళుగా చూడటం సభ్యతకాదు. సంక్షేమ రాజ్యంలో రైతు బాగుంటేనే సమాజం బాగుంటుంది. జాతీయ రహదారుల ప్లానింగ్ సందర్భంగా, ఇప్పటికే కొనసాగుతున్న రహదారులు, గ్రామాలు, పట్టణాలను వదిలి బైపాస్ మార్గాలను, నిష్పక్షపాతంగా వేసే ప్రయత్నం చేసినట్లైతే, గృహస్తులకు అన్యాయం జరక్కుండా ఉంటుంది. జాతీయ రహదారులకు ఇరువైపులా చింత, వేప, విప్ప, తాటి, ఖర్జూర చెట్లను నాటించినట్లయితే మంచి ఆదాయమూ లభిస్తుంది.

## తెలంగాణ మెడికల్ ప్రైవేట్ ఎంప్లాయిస్ సమస్యలను పరిష్కరించాలి



మంచిర్యాల టౌన్,మార్చి17,ప్రజాపాలన: తెలంగాణ మెడికల్ ప్రైవేట్ ఎంప్లాయిస్ సమస్యలను పరిష్కరించాలని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐ బి చౌరస్తా వద్ద సమావేశం అయ్యారు. ఈ సంద్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు తీగల శ్రీనివాస్ రావు మాట్లాడతూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 15 లక్షల మంది సిబ్బంది తదితర హోదాల్లో ప్రైవేట్ ఆసుపత్రుల్లో పని చేస్తున్నారని వారందరి ఐక్యత కోసమే ఈ అసోసియేషన్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. కావున ఆదివారం స్థానిక చార్వాక ట్రస్ట్ సమావేశ మందిరంలో ఎన్నికలు జరుగుతాయన్నారు. జిల్లా లోని అన్ని హాస్పిటల్స్ లో వివిధ హోదాలలో పనిచేసే ప్రైవేట్ ఉద్యోగుల అందరూ హాజరై ఎన్నికను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సొల్లు శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, తోగరు తిరుపతి, అఖిల్, ఏల్పుల శ్రీనివాస్, పత్తి శ్రీనివాస్, వరుణ్, రమేష్, రాజు తదితరులు పాల్గన్నారు .

# శాంతిభద్రతలతో పాటు క్రీడల్లో రాణించాలి

## జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి






వికారాబాద్ బ్యూరో 17 మార్చి ప్రజాపాలన : శాంతి భద్రతల నియంత్రణతో పాటు క్రీడల్లోను పోలీసులు ప్రతిభ కనబర్చాలని జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి అన్నారు. పోలీస్ అంటేనే క్రమ శిక్షణకు కొలమానమని కొనియా డారు. గురువారం వికారాబాద్ జిల్లా పోలీసుల వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2022 పోలీస్ క్రీడలను ప్రారంభించారు. అనుని త్యం తమ విధులకు అంకితమయ్యే పోలీసులకు మానసిక ఉల్లాసం కలి గించేందుకు క్రీడలను నిర్వహిస్తు న్నామని పేర్కొన్నారు. జిల్లాలోని అన్నీ పోలీస్ స్టేషన్ లతో పాటు ఆర్మ్డ్ విభాగంకు చెందిన పురుష, మహిళా పోలీసు క్రీడాకా రులు వివిధ క్రీడల్లో పోటీ పడను న్నారని స్పష్టం చేశారు. క్రీడల ప్రారంభోత్సవం సందర్భంగా పోలీస్ క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించడంతో పాటు, జిల్లా కలెక్టర్ కె. నిఖల చేతుల మీదుగా క్రీడా పతాకాన్ని ఎగురవేశారు. జిల్లా ఎస్పి స్మోక్ గన్ పేల్చి క్రీడలను ప్రారంభిస్తున్నట్లుగా ప్రకటించారు. అనంతరం తొలి వాలీబాల్ పోటీని ఆర్మ్డ్ పోలీస్, వికారాబాద్ సబ్- డివిజన్ మద్య ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా ఎస్పి క్రీడకారులలో నూతనోత్తేజం కలిగించడం కొరకు క్రికెట్ ఆడారు. స్పోర్ట్స్ మీట్ ద్వారా నాయకత్వ లక్షణాలు, టీమ్ వర్క్ ను పెంపొం దించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. పోలీస్ అధికారులు గెలుపు ఓటముల గురించి క్రీడలను అడకుండా క్రీడా స్పూర్తితో క్రీడలను అడాలని జిల్లా ఎస్పి కోరారు. ఈ సందర్భంగా క్రీడల నిర్వహణ కోసం శ్రమించిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. నిఖిల మాట్లాడుతూ శాంతిభద్రత పరిరక్షణలో పోలీసు వారి పాత్ర అతి ముఖ్యమైనదని పేర్కొన్నారు. అందుకే పోలీస్ సిబ్బంది శరీరికంగా, మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. స్పోర్ట్స్ మీట్ లో పోల్గొనడానికి వచ్చిన మహిళా సిబ్బంది అందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా అదనపు ఎస్పి ఎం.ఏ. రషీద్, డిటిసి అదనపు ఎస్పి మురళీధర్, వికారాబాద్ డిఎస్పి సత్యనారాయణ, పరిగి డిఎస్పి శ్రీనివాస్, తాండూర్ డిఎస్పి లక్ష్మినారాయణ, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, డిటిసి డిఎస్పి విజయ్ కుమార్, జిల్లా ఉన్నత పోలీస్ అధికారులు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్కే ఫౌండేషన్ మొదటి వార్షికోత్సవ వేడుకలు



మధిరమార్చి 17 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా రిటైర్డ్ జేడీ లక్ష్మీనారాయణ పాల్గొనిమధిరలో రెడ్డి గార్డెన్ లో. మానవ సేవే మాధవ సేవ అంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మధిర రెస్క్యూ టీం వారి ఆధ్వర్యంలో నడుస్తున్న ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం మొదటి వార్షికోత్సవం సందర్భంగా సేవే పరమావధిగా చేసేవారికి ఉత్తమ పురస్కారాలను అందజేశారు ఈ సందర్భంగా జెడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనేక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆర్కే ఫౌండేషన్ వారిని అభినందిస్తూ ముందు మరెన్నో కార్యక్రమాలు చేయాలని. ఆర్ కే అంటే అందర ఆదరాభిమానాలు ప్రజల మనసులో మంచి మనిషిగా ఉన్నవాడని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బొమ్మెర రామ్మూర్తి మధిర పట్టణానికి చెందిన పలువురు పాల్గొన్నారు..

## ఆశా వర్కర్లలను కార్మికులుగా గుర్తించాలి



మంచిర్యాల టౌన్, మార్చి17, ప్రజాపాలన: ఆశా వర్కర్లలను కార్మికులుగా గుర్తించాలని గురువారం రోజున సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మార్చి 28,29 తేదీలలో లో జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆశ వర్కర్లు అందరూ పాల్గొంటారని తెలియజేస్తూ వెంకట్రావుపేట్ పిహెచ్సి సూపర్ వైజర్లు లక్ష్మణ స్వామి, శాంత కుమారి, జీవరాణి లకు సమ్మె నోటీసును అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించడం లేదు. పారితోషికాలు పద్ధతిని రద్దు చేయాలని ఫిక్స్ వేతనం నిర్ణయించాలని అనేక సంవత్సరాల నుండి ఆశా వర్కర్లు అడుగుతున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం ఫిక్స్ వేతనం నిర్వహించడాన్ని నిరాకరిస్తుంది. ఆశాలతోపాటు స్కీమ్ వర్కర్ల అందర్నీ కార్మికులుగా గుర్తించాలి. కనీస వేతనం పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలి. 45వ ఐఎల్సి సిఫారసులను కేంద్ర ప్రభుత్వం పక్కకు తోసి పారేసింది. ఆశ వర్కర్ల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మార్చి 28,29 తేదీలలో రెండు రోజులు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆశా వర్కర్లు అందరూ పాల్గొంటారని తమరికి తెలియజేస్తున్నాం. కరోనా సోకిన ఆశలకు ఉచిత వైద్యం అందించాలని మరణించిన ఆ శాల అందరికీ రూ 50 లక్షల ఇన్సూరెన్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాలలో తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు సల్లం శోభా,కార్యదర్శి రాజేశ్వరి, ఉపాధ్యక్షురాలు రాణి, అపర్ణ, గురు లక్ష్మి , సభ్యులు హైమావతి, మమత, పద్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## హెూలీ పండుగను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలి

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి : తాండూరు నియోజకవర్గ ప్రజలు హెూలీ పండుగను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని తాండూరు శాసనసభ్యుడు పైలట్ రోహిత్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు ముఖ్యమంత్రి కేసీఆర్ హెూలీ పండుగ పెరుగుతుందని పండుగను ప్రజలు అందరూ కలిసిమెలిసి చేసుకోవాలని ఇలాంటి గొడవలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు పండుగలు జరుపుకోవడం వలన ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది అని ప్రజలు సంతోషంగా ఉండాలని ఆయన కోరారు పండుగ రోజు రంగులు జల్లుకొని అందరూ ఊరు జరుపుకోవాలని ఆయన చెప్పారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులకు సహకరించాలని ఆయన తెలిపారు

## 17 జి.ఓ సమస్య పై ఉపాధ్యాయుల నిరసన



కొడంగల్ ప్రతినిధి 17 మార్చి ప్రజాపాలన:జి.ఓ నం.317పై తలెత్తిన సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ పిలుపు మేరకు రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో జడ్పిహెచ్ఎస్ అంగడి రాయిచూర్ యుపిఎస్ టేకుల్ కోడ్,చిట్లపల్లి లో నల్ల బ్యాడ్జిల తో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 317 జీవో వల్ల తలెత్తిన సమస్యల పై పెట్టుకున్న అప్పీల్స్ పరి ష్కారం కాక పెండింగ్లో ఉన్నాయని వాటిని సత్వరమే పరిష్కారం కోసం. మూడు విడతల కార్యక్రమాలలో బాగంగా నేడు మెదటి విడత లో విరామ సమయంలో నల్లబ్యాడ్జిలతో నిరసన తెలియజేయడం జరిగిందని తెలిపారు.రెండవ విడతలో ఈనెల 24 న రాష్ట్రంలోని అన్నీ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని మరి అలాగే మూడవ విడత ఈ నెల 31న డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యలయ ముట్టడి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టనున్నట్లు వారు తెలిపారు . బ్లాక్ చేసిన 13 జిల్లాలను ఓపెన్ చేసి %ంజూశీబంవ% బదిలీలను కల్పించాలని, జీవో 317 లో మెడికల్ గ్రౌండ్ లో నష్టపోయిన వారికి న్యాయం చేయాలని, జీవో 317 లో నష్టపోయిన వితంతు మహిళలు,ఒంటరి మహిళలకు న్యాయం) చేయాలి,317వల్ల వేర్వేరు జిల్లాలకు కేటాయించబడిన భార్యాభర్తలను బేషరతుగా ఒకే జిల్లాకు కేటాయించాలి. స్థానికత కోల్పోయిన వారికి భవిష్యత్తు ఖాళీలలో సొంత జిల్లాకు వచ్చే అవకాశం కల్పించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపాల్, చంద్రకాంత్ కరుణాకర్ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆసక్తి లేని వాళ్ళు పార్టీ నుంచి వైదొలగాలి

## ఖమ్మం గ్రామీణ తెరాస అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ ..



పాలేరు మార్చి 17 ప్రజాపాలన ప్రతినిధి :నేలకొండపల్లి: తుమ్మల పర్యటనలో కార్యకర్తలతో అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నట్లు బెల్లం వేణు ప్రకటించారు. గురువారం నేలకొండపల్లి మండల కేంద్రంలోని వాసవి భవన్లో జరిగిన నియోజకవర్గ స్థాయి తెరాస ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వేణు గోపాల్ మాట్లాడుతూ తుమ్మల కార్యకర్తలను నిందించారని ఆరోపించారు. ఆయన గెలుపు కోసం కష్టపడి పనిచేసిన నాయకులను కార్యకర్తలను విమర్శించడం తగదని హితవు పలికారు. తుమ్మల తన సొంత మండలంలోని సొంత గ్రామాల్లో మెజారిటీని తెప్పించలేకపోయారని విలేకరులకు ఈ సందర్భంగా వివరించారు. అందుకు తగిన సాక్షాల ప్రతులను విలేకరులకు ఆయన అందించారు. దీనిని బట్టి నిజమైన రాజకీయ ద్రోహి ఆయనేనని వేణు తెలిపారు. అనంతరం నేలకొండపల్లి మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య ,మాట్లాడుతూ ఎంపీ నామ నాగేశ్వరరావు ఎన్నికల ప్రచార సభలో తుమ్మల కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేశారని బ్రహ్మయ్య అన్నారు. తుమ్మల ఓడించినందుకు తెరాస కార్యకర్తలను పిచ్చి కుక్కలు కూడా ముట్టవని అసభ్య పదజాలంతో దూషించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. తుమ్మల తన వైఖరి, నోటి దురుసు తనంతోనే ఓడిపోయారని పేర్కొన్నారు. నాయకులుగాని, కార్యకర్తలుగాని ఆయన ఓటమి కోసం పని చేయలేదని తెరాస గెలుపు కోసమే పని చేశామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్టీ అనుమతిలేకుండా నియోజకవర్గంలో భారీ స్థాయిలో ఇతర మండలాల నుంచి ప్రజలను సమీకరించి ప్రదర్శనలు నిర్వహించి ఇక్కడే కార్యకర్తలను అయోమయంలోకి పడేస్తున్నారని ఆయన ఆరోపించారు. పార్టీ విధానాలు నచ్చకుంటే గౌరవంగా తప్పుకోవాలని,ప్రజలు ఇచ్చిన తీర్పును గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం గ్రామీణ, మండల ఎంపీపీలు శ్రీనివాస్, వజ్జా రమ్య,బెల్లం ఉమా,జడ్పి వైస్ ఛైర్మన్ ధనలక్ష్మి, కూసుమంచి జెడ్పీటీసీ ఇంటూరి బేబీ శేఖర్, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, సి డి సి చైర్మన్ నెల్లూరి లీలా ప్రసాద్, నేలకొండపల్లి సర్పంచుల సంఘం అధ్యక్షులు గండు సతీష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు శాఖమూరి సతీష్, ఆత్మ కమిటీ చైర్మన్ రామసాయం బాలకృష్ణ రెడ్డి,వజ్జా శ్రీనివాసరావు, మాదాసు ఆదాం, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య రత్న అవార్డు గ్రహీత డాక్టర్ సంతోష్ సింగ్ ను సన్మానించిన ఉస్మాన్ ఫాషా



బెల్లంపల్లి మార్చి 17 ప్రజా పాలన ప్రతినిధి: మదర్ తెరిసా పౌండేషన్ వారు ప్రకటించిన అవార్డు అందుకున్న డాక్టర్ సంతోష్ సింగ్ ఠాకూర్ ను బెల్లంపల్లి పట్టణం లోని తాజ్ బాబా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్మాన్ పాషా గురువారం నాడు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతోష్ సింగ్ బెల్లంపల్లి పట్టణం మరియు పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తూ పేద ప్రజల ఆశీస్సులు పొందారని, అదేవిధంగా బెల్లంపల్లి లోని యువత చెడు వ్యసనాలకు గురికాకుండా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించి చైతన్య పరచాలని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టి ఆదరించే సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొని మరింత ప్రజల మన్ననలు పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాజ్ బాబా సేవా సమితి సభ్యులు ఇస్మాయిల్, సలీం, శ్రీను లాల్, హాజీ బాబా, ఉమేర్ నవాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ రైతులను తీసుకోవాలి: కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ సేవా దళ్ అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు



పాలేరు మార్చి 17 ప్రజాపాలన ప్రతినిధి :నేలకొండపల్లి: రాష్ట్రంలో గతంలో పనిచేసిన ఆదర్శ రైతులను తిరిగి తీసుకోవాలని నియోజకవర్గ కాంగ్రెస్ సేవా దళ్ అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లను మాదిరిగానే వీరిని కూడా ప్రభుత్వం గుర్తించాలన్నారు. వారికి గౌరవ వేతనం ఇస్తూ గత కాంగ్రెస్ ప్రభుత్వం ఆదరించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వెంటనే ఆదర్శ రైతులను తిరిగి వారి స్థానాల్లో తీసుకుంటున్నట్లు ప్రభుత్వం ప్రకటించాలన్నారు. రాష్ట్రంలో వేల సంఖ్యలో ఉన్న గ్రామీణ రైతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రైతుల నోటి కాడ కూడును లాగి కేసీఆర్ తప్పు చేస్తున్నారని దుయ్యబట్టారు. వారికి ఉద్యోగాలు ఇచ్చే వరకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని ఆయన తెలిపారు. సీయల్పీ నేత భట్టి విక్రమార్క కృషి తోనే ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించిందని,కేసీఆర్ మెడలు వంచి భట్టి వారికి ఉద్యోగాలు ఇప్పించారని ఆయన తెలిపారు. ఆదర్శ రైతులకోసం మరో ఉద్యమం చేస్తమని హెచ్చరించారు.

## జె డి లక్ష్మినారాయణ చేతుల మీదగా ఎయిడ్స్ బులెటన్ ఆవిష్కరణ




మధిర మార్చి 17 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు రెడ్డి గార్డెన్ లో మధిర ఆర్ కె ఫౌండేషన్ ఓల్డ్ ఏజ్ హెూమ్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న ప్రముఖుల ను గుర్తించి జాతీయ పురస్కారంను ప్రముఖ సామజిక సేవకుడు మధిర ఆశ మిత్ర జానపద కళాకారుడు లంకా కొండయ్య సేవలను గుర్తించి అవార్డును సిబిఐ రిటైర్డ్ జేడీ శ్రీ వి వి లక్ష్మి నారాయణ చేతుల మీదుగా మొమెంటో పుష్పగుచ్ఛం శాలువాతో ఘనంగా ఆర్కె ఫౌండేషన్ నిర్వహకులు దోర్నాల రామకృష్ణ నిస్సి హరిణి నేషనల్ ఎన్జిఓ కన్వినర్ చేజెర్ల మల్లిఖార్జున్ కోమటిడి శ్రీనివాస్ రావు, కేభీఆర్ ఫాండేషన్ డైరెక్టర్ శ్రీ బాలరాజు లలిత పుతుంభాక శ్రీ కృష్ణ ప్రసాద్ మాధవరపు నాగేశ్వరావు, బొమ్మెర రామ్మూర్తి, బెజవాడ రవి బాబు పుల్లఖండం చంద్రశేఖర్ పి పి బృందం సమక్షంలో అవార్డు ప్రధాన%శీ% చేశారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ తరపున గత 25 సంవత్సరాల నుండి హెచ్ఐవి /ఎయిడ్స్ పై వివిధ జన సమూహ%శీ% అవగాహన పరుస్తూ హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల కుటుంబాలకు వివిద దాతలచే సహాయం చేయించట%శీ% అభినందనీయం అని కొండయ్య ఏర్పాటు చేసిన లిస్టాఫ్ ఎయిడ్స్ టాక్ ఎయిడ్స్లి బులెటిన్ ను జేడీ లక్ష్మి నారాయణ చేతులు మీదుగా ఆవిష్కరణ చేసినారు. ఈ అవార్డు రావటం పట్ల మధిర ప్రముఖులు ఆరోగ్య శాఖ అధికారులు కొండయ్యకు అభినందనలు తెలిపినారు.

## వెంకటేశ్వర్లుకు సీతారాములు నివాళులు..



తల్లాడ, మార్చి 17 (ప్రజాపాలన న్యూస్): కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మండలం కిన్నెరసాని గ్రామానికి చెందిన ఎద్దు వెంకటేశ్వర్లు దశదిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగా సీతరాములు హాజరయి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో సుజాత నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతలపూడి రాజశేఖర్, వల్లపు యాకయ్య, అప్పారావు, ఖాసీం,నరేష్, అశోక్,పాషా గ్రామస్తులు ఉన్నారు.

# నాయనమ్మ కుంట చెరువు రూ. 1.25 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ గాంధీ



శేర్లింగంపల్లి ప్రజాపాలన -మార్చి 18 : మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ లో గల నాయనమ్మ కుంట చెరువు అభివృద్ధి లో భాగంగా రూ. 1.25 ఒక కోటి ఇరవై ఐదు లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న చెరువు సుందరికరణ, సంరక్షణ,అభివృద్ధి పనులకు ఇరిగేషన్ అధికారులు , కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నగర్ లో గల నాయనమ్మ కుంట అభివృద్ధి లో భాగంగా రూ. 1.25 ఒక కోటి ఇరవై ఐదు లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న చెరువు సుందరికరణ, సంరక్షణ,అభివృద్ధి పనులకు ఈ రోజు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, చెరువు సుందరికరణ లో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ , చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ (కంచె) నిర్మాణం మరియు చెరువు యొక్క అలుగు నిర్మాణము మరియు చెరువు సుందరికరణ పనులు చేపడుతున్నాం అని ,చెరువు సుందరికరణ మరియు అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అధికారులకు తెలియచేశారు. అదేవిధంగా ప్రణాళిక తో పనులు చేపట్టాలని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు . చెరువులను సంరక్షణిచడవే ధ్యేయంగా పనిచేస్తున్నాం నాయనమ్మ కుంట చెరువును సుందరవనం గా ,శోభితవర్ణం గా తీర్చిదిద్దుతామని, అదేవిదంగా చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువు ల ను సంరక్షిస్తామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు .చెరువు ల వాకింగ్ ట్రాక్ నిర్మాణం గూర్చి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది .త్వరిత గతిన వాకింగ్ ట్రాక్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చెరువు అపరిశుభ్రం వలన పేరుకుపోయిన గుర్రపు డెక్క వలన దోమల పెరగడం వలన స్థానికులకు ఏర్పడుతున్న ఇబ్బందులను ,అనారోగ్యాలకు గురవడం స్థానికులు పలుమార్లు ఎమ్మెల్యే కి పిర్యాదు చేయడం వలన దీనికి స్పందించిన ఎమ్మెల్యే స్థానికులు పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి చెరువును దత్తత తీసుకొని సొంత నిధులతో చెరువును శుభ్రపరిచి సుందరీకరణ చేసిన సంగతి విదితవే .అదేవిధంగా ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని చెప్పడం జరిగినది , తామర పువ్వులను పెంచి కలుషితం కాకుండా చెరువును సుందరీకరిస్తామని ఎమ్మెల్యే గాంధీ గారు చెప్పటం జరిగినది .చెరువులను సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ,చెరువులు కలుషితం కాకుండా మరియు కబ్జాలకు గురికాకుండా చెరువులను పూర్తి స్థాయి లోసంరక్షిస్తామని , చెరువు చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేసి ,ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని,అలాగే నియోజకవర్గం లోని అన్ని చెరువులను పూర్తి స్థాయిలో సుందరీకరిస్తామని ఎమ్మెల్యే చెప్పటం జరిగినది చెరువుల పరిరక్షణకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని ,మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరిస్తామని ప్రభుత్వ విప్ గాంధీ చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు ఈఈ నారాయణ, డిఈ నళిని, డిఈ శేషగిరి ,ఎఈ పావని మరియు మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తెరాన నాయకులు పురుషోత్తం యాదవ్, అన్వర్ షరీఫ్, బి,ఎస్,ఎన్ కిరణ్ యాదవ్,గంగాధర్ రావు, మోహన్ ముదిరాజ్,మహేందర్ ముదిరాజ్,

## ఇంటింటికి సురక్షిత మిషన్ భగీరథ నీరివ్వాలి

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 17 మార్చి ప్రజాపాలన : ఇంటింటికి సురక్షిత మిషన్ భగీరథ నీరు ఇవ్వాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. గురువారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లి"మీతో నేను"లి కార్యక్రమంలో భాగంగా మర్పల్లి మండల పరిధిలోని కొత్లాపూర్ గ్రామంలో ఉదయం 7:00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పర్యటించారు. గ్రామంలో మిషన్ భగీరథ పైపులకు గేట్ వాల్వ్ ఏర్పాటు చేయాలని సూచించారు. లీకేజీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. నల్లా కనెక్షన్లు ప్రతి ఇంటికి ఇవ్వాలని అన్నారు. నల్లాలకు బిగించిన చర్రలను తీయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో సరిపడ నీటిని అందించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. గ్రామంలో పర్యటిస్తూ అంగన్ వాడీ కేంద్రాలను సందర్శించారు. అంగన్ వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న బెనిఫిట్స్ సకాలంలో అందించాలని సూచించారు. గ్రామంలో బోర్ మోటర్ల వద్ద సింటెక్స్ ట్యాంకులు ఏర్పాటు చేసి నీటిని వృధాగా పోనివ్వరాదన్నారు. గ్రామంలో రెండు మూడు వార్డులలో థర్డ్ వైర్ ఏర్పాటు చేయాలన్నారు. పంట పొలాల్లో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలన్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకొని వినియోగించుకోవాలని సూచించారు. ఊరు మధ్యలో పెంటకుప్పలు, పాడుబడ్డ ఇళ్లను తొలగించాలని పేర్కొన్నారు. గ్రామంలో పరిశుభ్రత పాటించాలని గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. 12 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల పిల్లలకు కోవిడ్ వ్యాక్సిన్ రెండు టీకాలు ఇప్పించాలన్నారు. గ్రామ ప్రజలందరు ఎలాంటి అపోహాలకు పోకుండా రెండు టీకాలు తీసుకోవాలని సూచించారు. జహీరాబాద్ నుండి వయా బుదేరా, మర్పల్లి, వికారాబాద్ వరకు ఆర్టీసీ బస్సు కావాలని గ్రామస్థులు కోరగా జహీరాబాద్ డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సు ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పెనుగంచిప్రోలు ఉత్సవాలకు మధిర నుండి ప్రత్యేక బస్సులు

**మధిర ఆర్ టి సి డిపో మేనేజర్ దేవదానం**



మధిర. మార్చి 17 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడ్ను ఆర్టీసీ డిపో మేనేజర్ మధిర నెమలి మధిర % పెనుగంచిప్రోల్లుౢ జాతర దృష్టిలో పెట్టుకొననేడు రేపు బస్సులు సౌకర్యంగా ఉంటాయి ప్రజలు గమనించాలని ఆయన కోరారునెమలి వేణుగోపాలస్వామి కళ్యాణం సందర్భంగా మధిర డిపో పరిధిలో మధిర నుండి నెమలికి , వైరా నుండి నెమలికి ది. 18.03.2022 ఉదయం 6 గంటల నుండి ప్రత్యేక బస్సులను నడపడం జరుగుతుంది. కావున మధిర, వైరా పరిసర ప్రాంత భక్తులు ఈ సదావకాశం సద్వినియోగం చేసుకొనగలరని మధిర డిపో మేనేజర్ శ్రీ యస్. దేవదానం తెలియజేసినారు. అదేవిదంగా ది. 19.03.22 నుండి పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మి తిరుపతమ్మ కల్యాణమునకు కూడా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని కావున భక్తులేల్లరు ఈ సదావకాశం వినియోగించుకొనగలరని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మధిర ఆర్టీసీ ట్రాఫిక్ ఇంచార్జ లు శ్రీ వనమా నరసింహ రావు ,శ్రీ పకీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులలో మౌలిక వసతులు కల్పించాలి: జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 17 మార్చి ప్రజాపాలన :ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కొరకు ప్రతిపాదనలను వెంటనే తయారు చేయాలని జిల్లా కలెక్టర్ నిఖిల సంబంధిత అధికారులను ఆదేశించారు. మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి స్పెషల్ ఆఫీసర్లు, ఇంజనీరింగ్ అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మంచి మౌలిక వసతుల కల్పన కొరకు ప్రభుత్వం మన ఊరు - మన బడి కార్యక్రమం రూపొందించిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 371 పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందని, ఇట్టి ప్రభుత్వ పాఠశాలకు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా సిద్ధం చేసేందుకు అవసరమైన 12 అంశాలపై ప్రతిపాదనలను సోమవారం వరకు సెలవు దినాలలో కూడా రాత్రి పగలు పని చేసి సిద్ధం చేయాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సర్పంచులు అందుబాటులో ఉండేటట్లు చూడాలని విద్యా శాఖ అధికారిని సూచించారు. ప్రతిపాదనలు సిద్ధం కాగానే ఆన్-లైన్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారిని రేణుక దేవి, స్పెషల్ ఆఫీసర్లు,వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీంపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## పోలీసులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి**




మంచిర్యాల టౌన్, మార్చి 17, ప్రజాపాలన: పోలీసులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తేనే సమర్థవంతంగా విధులు నిర్వహిస్తారని, అప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు దిగుతారని రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్ అన్నారు. గురువారం మెడి లైఫ్ మంచిర్యాల ఆస్పత్రి యాజమాన్యం మంచిర్యాల జోన్ పరిధిలో పనిచేస్తున్న పోలీసు సిబ్బంది, అధికారులకు ఉచితంగా ఆరోగ్య కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని సీపీ మాట్లాడుతూ చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడు కరీంనగర్, హైదరాబాద్ లలో ఆరోగ్య భద్రత ఉన్న హాస్పిటల్ కి వెళ్లలేము కాబట్టి లోకల్ హాస్పిటల్స్ లో చెక్ చేసుకోవాల్సి వస్తుందని అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని పోలీస్ సిబ్బంది చికిత్స సమయంలో ఫీజు రాయితీ ఇచ్చిన మెడిలైఫ్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ నూతన్ అరవింద్ కు, హాస్పిటల్ యాజమాన్యం, డాక్టర్లను, అభినందించారు. పోలీస్ సిబ్బంది కూడా చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉండాలి. ఆరోగ్యం గా ఉన్నప్పుడే ప్రజలకు సమర్థవంతంగా పని చేయగలము అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అఖిల్ మహాజన్ ఐపిఎస్, మంచిర్యాల ఏసీపీ ఎస్ రష్మీ పెరుమాళ్ ఐపిఎస్, బెల్లంపల్లి ఏఆర్ ఏసీపీ మల్లికార్జున్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ నారాయణ, మహిళ పిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐ అనిల్, డాక్టర్స్ కుమార్ స్వామి, చైతన్ చౌహాన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం



మంచిర్యాల బ్యూరో, మార్చి17, ప్రజాపాలన: మంచిర్యాల రైల్వే స్టేషన్ ముందు నిరుపేదలకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా గురువారం మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం నిర్వహించారు . మంచిర్యాల రైల్వే స్టేషన్ ముందు గుండా లత - శ్రీనివాస్ హోల్ సేల్ ఫైర్ వర్క్స్ సహకారంతో వారి కుమారుడు గుండా సుమంత్ కు ఉద్యోగం వచ్చిన సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. దాదాపు వేయి మంది కి రైల్వే స్టేషన్ ముందు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు కటకం హరీష్, క్యాబినెట్ కోశాధికారి పుల్లూరి బాలమోహన్, అంతర్జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దొంతుల ముఖేష్, సిరిపురం శ్రీనివాస్, జిల్లా వి కె ఎస్పీ ఇంచార్జ్ అప్పాల శ్రీధర్, రీజియన్ చైర్మన్ వుత్తూరు రమేష్, జోన్ చైర్మన్ కాచం సతీష్ , వాసవి క్లబ్ అధ్యక్షుడు కేశెట్టి వంశీకృష్ణ, కార్యదర్శి నలుమాసు ప్రవీణ్ , కోశాధికారి మల్యాల శ్రీనివాస్ , సభ్యులు గుండా మనోహర్ , పడకండి శ్రీనివాస్, ముస్త్యాల శ్రీనివాస్ , యెర్రం వెంకటేష్, కొత్త కృష్ణ , పాత సాయి సూరజ్, చందూరి ప్రభాకర్ , బాశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడిలో ముందస్తు హోలీ వేడుకలు

**జక్కా పురం రుక్మిణి, సంఘు ప్రేమలత**



వెల్గటూర్, మార్చి 17 (ప్రజాపాలన ప్రతినిధి) :వెల్గటూర్ మండలం ముత్తూనూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో ఉపాధ్యాయులు జక్కా పురం రుక్మిణి,సంఘు ప్రేమ లత ఆధ్వర్యంలో ముందస్తు హోలీ సంబరాలు గురువారం జరుపుకున్నారు. చిన్న పిల్లలకు హోలీ రంగులు చల్లకున్నారు. సంబరాలలో భాగంగా తల్లులు, ఉపాధ్యాయులు,ఆయాలు ఒకరినొకరు రంగులు చల్లకున్నారు. పిల్లలు ఉత్సాహంతో కేరింతలతో డ్యాన్సులు,ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలియజేశుకున్నారు. ఈ కార్యక్రమంలో కిశోర బాలికలు కొంగ వైష్ణవి, పొట్లం చెర్ల అంజలి, ఆయాలు బోనాల సర్వజన,కుశన పల్లి లక్ష్మి ఒకరినొకరు మూసుకున్నారు. కొంగ రాధిక, బోరే రజిత, శ్రీపతి అనూష, ముడి మడుగుల రవళి, కొంగ చంద్రకళ, బోనాల సరోజన, కుశనపల్లి లక్ష్మి.

## చిన్న జీయర్ స్వామి క్షమాపణలు చెప్పాలి

**ఆదివాసీ జిల్లా కో కన్వీనర్ బంక శ్రీనివాస్**



ఇబ్రహీంపట్నం ,మార్చి 17 (ప్రజా పాలన ప్రతినిధి): ఆదివాసీల ఆరాధ్యదైవం అయిన సమ్మక్క సారక్క దేవతలను కించపరిచే విధంగా చిన జీయర్ స్వామి చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల బేషరతుగా క్షమాపణలు చెప్పాలని , ఆదివాసీ నాయకపోడు జిల్లా కో కన్వీనర్ బంక శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చాట్ల రాజేందర్ ,ఉపాధ్యక్షులు కంచు శ్రీనివాస్, కార్యదర్శి గురిజెల వినోద్ , సీమలో శ్రీనివాస్ , గుండాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## పాఠాలు

'పది, పదకొండు, పన్నెండు తరగతుల్లో పాఠాలు కాస్త పెద్దవాళ్ళ పాఠాల్లాగా ఉండేవి. ఇంగ్లీషులో చక్కని ప్రేమ గీతాలు, షెల్లీ, కీట్స్, బైరన్, జాన్‌మిల్టన్ వర్డ్సువర్త్ వంటివారి పద్యాలుండేవి. అవి చాలా ఆకర్షణీయంగా ఉండేవి. ఉపవాచకాలుగా మార్క్ ట్వెయిన్ నవల "త్రి మస్కటీర్స్" ఇంకొక రచయిత నవల "జాకిల్ అండ్ హైడ్" నవల సంక్షిప్త పాఠం ఉపవాచకాలుగా ఉండేవి. హిందీలో ప్రేమ్‌చంద్ 'పరదా' కథ సుభద్రకుమారి చౌహాన్ 'మేరా నయా బచ్‌పన్', మరొకటి 'సైకిల్‌కి సవారీ' వ్యాసరచన వంటివి పాఠ్యాంశాలుగా ఉండేవి. భాష ఒక్కటే కష్టం గానీ, ఇంగ్లీషు, హిందీ పాఠాలు ఆసక్తికరంగా ఉండేవి. పఠనీయంగా ఉండేవి. అదేంటో గానీ తెలుగు పాఠాలే కఠినంగా ఉండేవి. ఉపవాచకాలుగా నవలలేమి ఉండేవి కాదు. అల్లసాని పెద్దన్న, ధూర్జటి, మంచెన వంటివారి పద్యాలుండేవి. అవి తెలుగైనప్పటికీ గొట్టు గా ఉండి తెలుగంటేనే భయపడేటట్టుగా ఉండేది. ఆధునిక సాహిత్య పరిచయం ఉండేది కాదు. గ్రాంథికం, సరళ గ్రాంథికం మా వాడుకలో లేని పదాలు ఉండేవి. జంగాలశాస్త్రి ఉపన్యాసం ఒకటి చాలా బాగా అనిపించేది. నేను మాత్రం తెలుగులో కూడా ఫస్ట్ వచ్చేవాడిని.

పదవతరగతి తెలుగు, ఇంగ్లీషు పాఠ్యపుస్తకాల ద్వారా ప్రేమపాఠాలు మొదలయ్యాయి. మను చరిత్రలోని ప్రవరాఖ్యుడు, వరూధిని, షెల్లీ, కీట్స్, బైరన్, జాన్‌మిల్టన్, వర్డ్సువర్త్ మొదలైన వారి గురించి వివరిస్తూ సార్లు పాఠాలు భలే ఆసక్తికరంగా చెప్పేవారు. అప్పటికే అనేక నవలలు, కథలు చదవడంతో ప్రేమభావాలు లోలోపల మొలకెత్తేవి. మా పెద్దనాన్న చుట్టాలు బొంబాయినుంచి వచ్చినప్పుడు వారి ఆహార్యం, హావభావాలు చూసి ఆరాధన మొదలయ్యేది.

మా ఇంట్లో, మా ఇరుగు పొరుగులో కిరాయికి ఉండి చదువుకునే సీనియర్, మా బ్యాచ్ విద్యార్థులు ప్రేమ గురించిన అనేక పాటలు పాడేవారు. "నా హృదయంలో నిదురించే చెలీ, కలల్లోన కవ్వించే సఖీ" అంటూ పాటలు పాడేవారు. మా ఇంటిచుట్టూతా ఉండేవారిని చూసి ప్రేమ వ్యక్తంచేసారు. వారు చీపురుకట్టలతో బెదిరించేవారు. ఇది మా సీనియర్లకు సంతోషంగా ఉండేది. చెప్పులు చూపించేవారు. అదికూడా సంతోషంగా ఉండేది. రెండు గోడల అవతల వారు మా ఇంటి పందిరి ఎక్కి పాటలు పాడుతూ చేతులు ఊపడం వీరు... మాకు తమాషాగా ఉండేది. బాల్య స్నేహితురాలు వారి స్కూలు వేరవడంతో పెద్దవాళ్ళు కావడంతో మాట్లాడడానికి వారికి, మాకు సంకోచంగా ఉండేది. అలా చూపులు తప్ప మాటలు ఉండేవి కాదు. ఆ చూపులు కూడా బెరుకు బెరుకుగా ఉండేవి. అపరిచితులు చూసుకున్నట్లుగా చూసుకునేవారు. కొందరికి చిన్నప్పుడే పెళ్ళిళ్లు అయిపోయాయి. వాళ్లు చాలా పెద్దవారు లాగా ప్రవర్తించేవారు.

సైలెన్స్ ప్రాధాన్యతను చెప్పే పాఠం ఒకటి బాగా గుర్తు. సైలెన్స్ ఈజ్ అన్ నేచర్ టు మ్యాన్ అని మొదలవుతుంది. స్పీచ్ ఈజ్ సిల్వర్ బట్ సైలెన్స్ ఈజ్ గోల్డెన్ అని చెబుతూ ఉపన్యాసాలు ఇవ్వడంరాని అతడు ఇసుక తిన్నెల్లో నోట్లో రెండు ఇసుక రాళ్లు వేసుకొని ప్రాక్టీస్ చేస్తుండే వాడు. దాంతో ఆ కాస్త ప్రసంగం కూడా సాగేది కాదు. మౌనంగా వుండడంతో అతడిని గొప్ప మేధావిగా సమాజం గౌరవిస్తుంది. ఇదీ ఆ పాఠ్య సారాంశం. అలా ఇంగ్లీషు పాఠ్యాంశాల్లో ప్రేమించడం అనేది పదకొండో తరగతిలో పదహారవ ఏటనే పరిచయమైనప్పటికీ చుట్టూ సమాజం దాన్ని వ్యక్తీకరించే సమాజంగా ఎదగలేదు. వీటన్నిటి పర్యవసానంగా ప్రేమించే ప్రజాస్వామిక స్వభావం, ప్రజాస్వామిక సమాజం వికాస పూర్వదశగా కవిత్వంలో కొన్ని భావాలు వ్యక్తం అయ్యేవి.

కలల్లో అప్పుడప్పుడు పెద్దపెద్ద పాములు పదిగజాల కన్నా పొడుగైన పాములు కన్పించేవి. అవి నన్ను చుట్టేసినట్టు చుట్టూతా భయంకరంగా తిరుగుతున్నట్టు అన్పించేవి. అప్పుడప్పుడు దయ్యాలు, భూతాలు కనబడ్డట్టయి భయపడి ఏడ్చే వాడిని. అమ్మ లేచి ఊరడించి మళ్లీ జోకొట్టి పక్కలో నాపై చేయి వేసి పడుకోబెట్టుకునేది.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# హోలీ ఎందుకు జరుపుకుంటారు..? హోలీ యొక్క విశిష్టత..



మధిర మార్చి 17 ప్రజా పాలన ప్రతినిధి నియోజవర్గ పరిధిలో: హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు గురువారం నాడుఅన్ని రాజకీయ పార్టీలు ఆనందోత్సవాల మధ్య హోలీ పండుగ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీలు హోలీ పండుగ సందర్భంగా శుభాకాంక్షలతో జరుపుకోవాలని తెలిపారుహోలీ వస్తుందంటే దేశమంతా పండుగే దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగ హోలీ అని చెప్పుకుంటారు. హోలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనది అని అర్థం, హోలీని హోలికా పూర్ణిమ గా కూడా వ్యవహరిస్తారు. హోలీ ని కాముని పున్నమి డోలికోత్సవం అని కూడా అంటారు. రాక్షస రాజు హిరణ్యకశిపుడి కుమారుడు ప్రహ్లాదుడు నిత్యం విష్ణుమూర్తిని స్మరిస్తూ ఉంటాడు. దీంతో ప్రహ్లాదుడిని మట్టుపెట్టాలని నిర్ణయించుకుంటాడు. అతని రాక్షస సోదరి హోలికను పిలుస్తాడు. ఆమెకు ఉన్న శక్తితో ప్రహ్లాదుడిని మంటలలో ఆహుతి చేయాలని కోరతాడు. దీనితో హోలిక ప్రహ్లాదుడిని వళ్ళో కూర్చోబెట్టుకొని మంటల్లో దూకుతుంది. విష్ణు మాయ తో ప్రహ్లాదుడు ప్రాణాలతో బయటపడతాడు. హోలిక రాక్షసి మాత్రం ఆ మంటల్లో చనిపోతుంది. హోళికా దహనం అయిన రోజునే 'హోలీ' అని అంటారు. అందుకే కొన్ని ప్రాంతాలలో రాత్రివేళ హోళికా దహనం నిర్వహిస్తారు. అదే రోజు శ్రీకృష్ణుడు గోపికలతో కలిసి బృందావనంలోని పువ్వులతో రంగులతో ఈ ఉత్సాహాన్ని జరుపుకున్నట్లు గా భావిస్తారు. ఈ హోళీ రోజున శ్రీ కృష్ణుడు రాధను ఉయ్యాలలో పెట్టి రంగులు పులిమినట్లుగా కూడా చెబుతారు. ఇలా రంగులు పూలు చల్లుకోవడం ద్వారా ప్రేమ అనురాగాలు,సౌభాగ్యాలు వెల్లి విరుస్తాయి అని నమ్ముతారు. కృతయుగంలో రఘునాథుడు అనే సూర్యవంశపు మహా రాజు ఉండేవాడు ఒక రోజు ప్రజలంతా వచ్చి హోలిక అనే రాక్షసి తమ పిల్లలను బాధిస్తుందని మొర పెట్టుకుంటారు. ఆ సమయంలో అక్కడే ఉన్న నారద మహర్షి ప్రతి ఏటా ఫాల్గుణ పూర్ణిమ రోజు హోలికను పూజిస్తే బాధలు పోతాయి అని తెలుపుతాడు. ఆ పూజలు పగటివేళ చేస్తే కష్టాలు వస్తాయి అని వివరిస్తాడు. అప్పటినుంచి హోలీ పూజలు రాత్రి ఈ సమయంలో నిర్వహించాలని పూర్వికులు తెలిపారు. హోలీ పండుగ విశిష్టత: హోలీ పండుగను వసంత పంచమి అని కూడా అంటారు. ఈ పండుగ రోజు తెల్ల బట్టలు ధరించి ఒకరిపై ఒకరు రంగులు పోసుకుంటారు. పిల్లలు పెద్దలు ఈ హోళిని సందడిగా జరుపుకుంటారు. హిందూ పండుగ అయినా హోలీ ని అనేక దేశాల్లో ఇతర మతస్తులు కూడా జరుపుకుంటారు. హోలీ కి ముందు రోజు హోలికను దహనం చేస్తారు. శ్రీ మహారాజు భక్తుడైన ప్రహ్లాదుడు తన తండ్రి హిరణ్యకశ్యపుడు మాట వినక హరిభక్తి లో మునిగి తేలు తాడు. హిరణ్యకశిపుడు చాలా శక్తివంతమైన రాక్షసుడు బ్రహ్మ దేవుని నుండి గొప్ప వరం పొందుతాడు. ఆ వరం వలన అతనికి పగలు గాని, రాత్రి గాని, ఇంట గాని, బయటగాని, నేలపై గానీ, నింగిలో గాని, జంతువుల వల్ల గాని, మనుషుల వల్ల గాని మరణం లేకుండా వరం పొందుతాడు. ఈ వరంతో ముల్లోకాలను ఆక్రమిస్తు త్రిలోకాధిపత్యం పొందుతాడు. తన కుమారుని హరిభక్తి అతని మనశ్శాంతిని దూరం చేస్తుంది. విష్ణువుకు పరమ విరోధి అయిన హిరణ్యకశిపుడు తన కుమారుని తీరుతో విసుగుచెంది ఏనుగులతో తొక్కిస్తు, పాములతో కనిపించిన ప్రహ్లాదుడు హరిభక్తి మానలేదు. చివరికి మంటల్లో కాలకుండా ఉండ గలిగేలా తన సోదరి హోలికను పిలిచి ప్రహ్లాదుడిని మంటలలో దహించి రమ్మంటాడు. అప్పుడు హోలిక ప్రహ్లాదుడిని మంటలలో తీసుకుని వెళుతుంది. హరిభక్తి ,విష్ణువు కటాక్షం వలన ప్రహ్లాదుడికి ఏమీ కాదు. హోలిక మాత్రం మంటల్లో దహన మౌతుంది. ఈ విధంగా హోళికా దహనం అయిన మరుసటి రోజును హోలీ పండుగగా జరుపుకుంటారు. అందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూలు చిరు వ్యాపారం వ్యాపార సంఘం అధ్యక్షులు ప్రజాపాలన స్నేహ విలేకరు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు తెలిపారు

## ప్రజా పరిరక్షణ దీక్షకు బయల్దేరిన బోనకల్ మండల బిజెపి నాయకులు అరెస్ట్



బోనకల్ ,మార్చి 17 ప్రజా పాలన ప్రతినిధి: గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, ఈటెల రాజేందర్, రఘునందన్ రావు తలపెట్టిన ప్రజా పరిరక్షణ దీక్షకు బయల్దేరిన బోనకల్ మండల బీజేపీ నాయకులను బోనకల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బోనకల్ మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు మాట్లాడుతూ శాసనసభలో భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేల ప్రజా సమస్యలపై ఎమ్మెల్యేల గొంతు నొక్కే ప్రయత్నం ఈ ప్రయత్నంలో భాగంగా అకారణంగా శాసన సభ నుండి సస్పెండ్ చేయడం జరిగింది. అప్రజాస్వామికంగా ఎమ్మెల్యేలను సస్పెండ్ చేసిన దానికి నిరసనగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆధ్వర్యంలో లో తలపెట్టిన ప్రజా పరిరక్షణ దీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా గా భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులు అందరూ బయలుదేరి వెళ్తుండగా బోనకల్ పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు విరపనేని అప్పారావు, గుగులోతు నాగేశ్వరావు, తాళ్లూరి సురేష్, జంపాల రవి, గంగుల నాగేశ్వరావు, కాలసాని పరశురాం,మరీదు పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దివ్య షిరిడి సాయిబాబా మందిరము నందు సాయి ప్రసాదం అన్నదానం వితరణ



మధిర మార్చి 17 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో శ్రీ సాయి సన్నిధి లో గురువారం నాడు దాతల సహకారం దాత పారిశ్రామికవేత్త మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రంగా హనుమంతరావు వారి కుటుంబం సహాయ సహకారాలతో సాయిబాబాదేవాలయం శ్రీ ప్లవ నామ సంవత్సరం, పాల్గుణ మాస గురువారం,పాల్గుణ మాసం శ్రీ దివ్య షిర్డీ సాయిబాబా దేవాలయం మందిరము నందు సాయి ప్రసాదం దాతలురంగా హనుమంతరావు, మధులతనాళ్ల చంద్రావతి, కుమారుడు, కోడలు, మనవడు, మనవరాలు అయ్యప్ప గుప్తా ,లక్ష్మీ ప్రియాంక, సాయి లోకేష్ హేశ్రితమక్కెన అంబికవంకాయలపాటి అవినాష్, నవ్యవనమా సత్య గాంధీ ముక్కా నాగరాజు ,స్వరూప పర్ణిక సాన్వితకే రఘునాథ్ రెడ్డి, శిరీష ధూళిపాళ్ల ధనంజయ నాయుడు, నిఖిల్ చక్రవర్తి, స్వాతి, నివేదకీర్తిశేషులు కత్తి వెంకయ్య జ్ఞాపకార్థంలివారి కుటుంబాలకుచే అన్న ప్రసాదం వితరణ చేసినారు ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ గురువారం నాడు ఈ సాయిబాబా సన్నిధిలో అన్నదాన కార్యక్రమంలో మేము పాల్గొనటం పేదలకు అన్నదానం చేయటం అన్నదానం అన్నం పరబ్రహ్మ స్వరూపిణి ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొనటం ఆ సాయి కృప మా అందరికీ ఉంటుందని అందరికీ ఉండాలని అని కోరుతుఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతి వారు గురువారం జరిగే అన్నదాన కార్యక్రమం దాతల సహకారంతో జరుగుతుందని అదే రోజు సాయంత్రం పల్లకి సేవ సాయి భజన ఉంటుందని వారు తెలిపారుఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ దివ్య షిరిడి సాయిబాబా భక్తులు, రంగా మధులత, నూతన దంపతులు, రంగా రాఘవ్, కృష్ణ మహిత, నాళ్ళ చంద్రావతి సేవకులు సత్యవతి, పబ్బతి నాగేశ్వరరావు, మైలవరపు రాము, భక్తులుచే అన్నదాన వితరణ చేసినారు మరియు కమిటీ సభ్యులు, ఆచార్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ మహిళా ఆరోగ్య కార్యకర్త సత్యవాణికి ఘన సన్మానం



మధిరమార్చి 17 ప్రజాపాలన ప్రతినిధి మధిర మండలంలో పరిధిలో గురువారం నాడుకరోనా కష్టకాలంలో ప్రజలందరికి ధైర్యం చెప్తూ విసుగు విరామం లేకుండా 100% లక్ష్యాన్ని పూర్తి చేస్తూ లిఉత్తమ కోవిడ్ వారియర్‌లి గా జిల్లా కలెక్టర్ చే ప్రశంసాపత్రాన్ని అందుకున్న మాటూర్ పిహెచ్సి ఎఎన్ఎమ్ శ్రీమతి పి సత్యవాణి ని మాటూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దీవి సాయి కృష్ణమాచార్యులు మాట్లాడుతూ కరోనా సమయంలో పోలీసులు ఆరోగ్య కార్యకర్తలుచేసిన సేవలు అనిర్వచనీయం అని, ముఖ్యంగా కోవిడ్ వాక్సిన్ వచ్చాక ఆరోగ్య కార్యకర్తల పనిభారం రెట్టింపు అయినప్పటికీ నిరంతరం ఉత్సాహంతో 100% వాక్సినేషన్ కొరకు సత్యవాణి బృందం చేసిన సేవలు గొప్పవిగా పేర్కొన్నారు. వృత్తి నిబద్ధత కలిగిన వారిలో సత్యవాణి ఒకరని, వారికి ఉత్తమ కోవిడ్ వారియర్ అవార్డు రావడం ఆరోగ్య కార్యకర్తలందరికి గర్వకారణంగా పేర్కొంటూ, సత్యవాణి ఇదే విధంగా సేవలు అందిస్తూ మున్ముందు మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాటూరు పి.హెచ్.సి ఆరోగ్య కార్యకర్తలు ఎంవి లక్ష్మి, కె సృజన కుమారి లతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మధిర బిజెపి నాయకులు ముందస్తు అరెస్ట్



మధిర మార్చి17 ప్రజా పాలన ప్రతినిధిమున్సిపాలిటీ పరిధిలో బిజెపి ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమం లో భాగంగా గురువారం నాడు టౌన్ పోలీస్ స్టేషన్ కు బిజెపి నాయకులు అరెస్ట్ నిరసన తో ప్రజాస్వామ్యం పరిరక్షణ దీక్షకు హైదరాబాద్ వెళుతున్న బీజేపీ నాయకులు లను అక్రమంగా అరెస్టు చేయటం జరిగిందిరాష్టంలో అధికార తెరాస, ప్రభుత్వం రాజ్యంగా సంస్థలను, ప్రజాస్వామ్యాన్ని, కుని చేస్తూ, బీజేపీ ఎమ్మెల్యే లను బడ్జెట్ సమావేశాలు మొత్తం సస్పెండ్ చేసి ప్రజా సమస్యలు చర్చకు రాకుండా బీజేపీ ఎమ్మెల్యేకు బయపడి వాళ్ళను అక్రమంగా సభ నుండి బయటకు పంపినందుకు నిరసనగా ఈరోజు ప్రజాస్వామ్య పరిరక్షణ దీక్ష చేస్తున్న ఎమ్మెల్యే లు రాజాసింగ్, రఘునందనరావు, రాజేంద్ర గారి దీక్ష కు సాంఘిభవంగా వెళుతున్న బీజేపీ పట్టణ మరియు రూరల్ మండల నాయకులను అక్రమంగా అరెస్టు చేసినరు. అరెస్టు అయినా వాళ్ళు పాపట్ల రమేష్, బీజేపీ పట్టణ అధ్యక్షులు,గుండా చంద్రశేఖర్ రెడ్డి, రూరల్ మండలం అధ్యక్షులు,పెరుమాళ్ళపల్లి విజయరాజు, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి, చిలువేరు సాంబాశివారావు, బీజేపీ జిల్లా కార్యదర్శి, రామిశెట్టి నాగేశ్వరావు, రూరల్ మండల్ ఇంచార్జి, కుంచం కృష్ణారావు, కొనా నరసింహారావు, మోహనరావు, తదితరులు.

## చిరు వ్యాపారాల సంఘ అధ్యక్షుడు శ్రీనివాస్‌రావుని సన్మానించిన రిటైర్డ్ సి.బి.ఐ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ



మధిరమార్చి 17 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం మొదటి సంవత్సరం వార్షికోత్సవం సందర్భంగా రెడ్డి గార్డెన్ మధిర నందు జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన గౌరవనీయులు సిబిఐ డైరెక్టర్"జె డి లక్ష్మీనారాయణ", రిటైర్డ్ సిబిఐ డైరెక్టర్ చేతుల మీదుగా చిరు వ్యాపారాల సంఘ అధ్యక్షుడు స్నేహ మరియు ప్రజా పాలన విలేకరి శ్రీ పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు ని చిరు సన్మానం చేసినారు వారిని ఈ సందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడుతూ మన మధిర పట్టణానికి విచ్చేసిన విద్యావంతుడు, నిజాయితీపరుడు ఆఫీసర్నీ కలుసుకోవటం వారి చేతుల మీదుగా సన్మానాన్ని పొందటం కృతజ్ఞతలు తెలిపారు.

## గొల్లగూడెంలో కళా ప్రదర్శనలు..



తల్లాడ, మార్చి 17 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని గొల్లగూడెం గ్రామ పంచాయతీలో ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలపై కళాకారులు గురువారం అవగాహన కల్పించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి రాయబారపు అర్జున్ రావు కళా బృందం ఆధ్వర్యంలో ఈ కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్న తీరును పాటలు ద్వారా వినిపించారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా తదితర సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ యాకయ్య, కళాకారులు చాపలమడుగు కోటేశ్వరరావు, పమ్మి రవిబాబు, మునగాల వెంకట రత్నం, అలవాల కృపానందం, కొమ్ము రమేష్, బీరెల్లి రమణ, కొండ్రు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# యుఎస్ బాక్సాఫీస్ వద్ద 'ఆర్ ఆర్ ఆర్' హాల్ చల్

దేశం మొత్తం ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రం 'ఆర్ ఆర్ ఆర్'. ఈ మూవీ రిలీజ్ కి సరిగ్గా వారం రోజులే మిగిలి వుంది. జనవరి 7న సంక్రాంతి కానుకగా రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. కానీ అనివార్య కారణాల వల్ల ఆ డేట్ మళ్లీ మారింది. సినిమా వాయిదా పడింది. అయినా సరే సినిమాపై వున్న క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు. ప్రారంభం నుంచి ఇప్పటి వరకు అదే క్రేజ్. ఇది ఓన్లీ ఇండియా వ్యాప్తంగానే కాకుండా ఓవర్సీస్ లోనూ ఈ మూవీపై ఇదే క్రేజ్ కొన సాగుతూ పలువురిని ఆశ్చర్యపరు స్తోంది. లేట్ అయినా సరే అదే జోరు.. అదే జోష్ ఈ మూవీపై అభిమానుల ప్రేమ కనిపిస్తోంది. ఇప్పటికే అడ్వాన్స్ బుకింటగ్స్ పరంగా యుఎస్ ప్రీమియర్స్ పరంగా రికార్డులు తిరగరాస్తున్న 'ఆర్ ఆర్ ఆర్' మార్చి 25న విడుదలవుతున్న నేపథ్యంలో మేకర్స్ మళ్లీ ప్రమోషన్స్ ని ప్రారంభించేశారు. దేశ వ్యాప్త ప్రచారం కోసం ప్రధాన టీవీ ఛానల్స్ తో పాటు పేరున్న యూట్యూబ్ ఛానల్స్ ని కూడా లైన్ లో పెట్టేసి వారికి ప్రత్యేకంగా ఇంటర్వ్యూలు ఇవ్వడం మొదలుపెట్టారు 'ఆర్ ఆర్ ఆర్' టీమ్. ఈ నెల 19న ఈ మూవీ





కోసం కర్ణాటకలోని చిక్బళ్లాపూర్ లో భారీ ఎత్తున ప్రీ రిలీజ్ ఈవెంట్ ని ఏర్పాటు చేస్తున్నట్టుగా తెలుస్తోంది. ఇప్పటికే ఏర్పాట్లు మొదలయ్యాయని ఈ ఈవెంట్తో 'ఆర్ ఆర్ ఆర్' ప్రమోషన్స్ పీక్స్ కి చేరబోతున్నాయని చెబుతున్నారు. ఈ ఈవెంట్ లో ముఖ్య అతిథులుగా మెగాస్టార్ చిరంజీవి నందమూరి బాలకృష్ణ హాజరయ్యే అవకాశం వుందని వార్తలు వినిపిస్తున్నాయి. అంతు కాకుండా కర్ణాటక ముఖ్యమంత్రి బస్వరాజ్ బొమ్మై కూడా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరవుతారని ప్రచారం జరుగుతోంది. ఇదిలా వుంటే ఈ మూవీ యుఎస్ లో భారీ స్థాయిలో విడుదలవుతూ రికార్డు సృష్టించబోతోంది. ఈ చిత్రాన్ని యుఎస్ లో సరిగమ సినిమాస్ రిలీజ్ చేస్తోంది. అయితే ఈ చిత్రాన్ని 1150 స్క్రీన్ లలో విడుదల చేస్తుడటం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఏ భారతీయ చిత్రం యుఎస్ లో ఈ స్థాయిలో విడుదల కాలేదని ఇదే మొట్టమొదటి సారి కావడంతో అభిమానులు సినీ లవర్స్ హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య కాలంలోనే కాకుండా ఇంత వరకు ఏ ఇండియన్ ఫిల్మ్ యుఎస్ లో ఈ స్థాయిలో విడుదల అయిన దాఖలాలు లేకపోవడంతో ఇదొక సరికొత్త రికార్డ్ గా చెబుతున్నారు. బిగ్గెస్ట్ యాక్షన్ డ్రామాగా రూపొందిన ఈ చిత్రంలో రామ్ చరణ్ అల్లూరి సీతారామరాజుగానూ యంగ్ టైగర్ ఎన్టీఆర్ కొమరం భీం గానూ నటించారు. కీలక పాత్రల్లో హాలీవుడ్ స్టార్స్ రే స్టీవెన్ సన్ అలీసన్ డూడీ నటించగా ఎన్టీఆర్ కు జోడీగా ఒలివియా మోరీస్ రామ్ చరణ్ కు జోడీగా అలియా భట్ నటించారు. ఇతర ప్రధాన పాత్రల్ని అజయ్ దేవగన్ సముద్ర ఖని పోషించారు.

## నిజంగా ఎన్టీఆర్ చరణ్ ల మధ్య
# ఇంత స్నేహం ఉందా?



ఆర్ఆర్ఆర్ విడుదలకు సిద్దంగా ఉంది. ఎప్పుడెప్పుడు ఈ సినిమా విడుదల అవుతుందా అంటూ ఎదురు చూసిన ప్రతి ఒక్క సినీ ప్రేమికుడి కల నెరవేరే సమయం ఆసన్నం అయ్యింది. ఈనెల 25వ తారీకున ప్రపంచ వ్యాప్తంగా నభూతో నభవిష్యత్తి అన్నట్లుగా ఆర్ ఆర్ ఆర్ విడుదలకు సిద్దం అయ్యింది. ప్రపంచ ప్రసిద్ది గాంచిన భారీ మల్టీ ప్లెక్స్ లతో పాటు చిన్న సింగిల్ స్క్రీన్ ల్లో వరకు ప్రతి చోట కూడా సందడి వాతావరణం నెలకొంది. ఈ సమయంలో చిత్ర యూనిట్ సభ్యులు ప్రమోషన్స్ తో అంచనాలు మరింతగా పెంచేస్తున్నారు. సినిమా ప్రమోషన్ లో భాగంగా ప్రముఖ దర్శకుడు అనీల్ రావిపూడి హీరోలు మరియు దర్శకుడిని ఇంటర్వ్యూ చేశారు. అనీల్ రావిపూడి తో ఇంటర్వ్యూలో ఎన్టీఆర్.. చరణ్ ఇంకా రాజమౌళి పలు విషయాల్లో ఓపెన్ అయ్యారు. కొన్ని విషయాల్లో సస్పెన్స్ కొనసాగిస్తున్నా పలు విషయాలపై మాత్రం క్లారిటీ ఇచ్చారు. ముఖ్యంగా ఎన్టీఆర్ మరియు చరణ్ ల స్నేహం గురించి ఉన్న అనుమానాలు పటాపంచలు అయ్యేలా ఒక క్లారిటీ ఇచ్చారు. టాలీవుడ్ లో ఇద్దరు కూడా స్టార్ హీరోలు.. ఒకరి సినిమా పై మరొకరి సినిమా పోటీ అన్నట్లుగా ఢీ కొట్టిన సందర్భాలు ఉన్నాయి. ఇద్దరి అభిమానులు కూడా సోషల్ మీడియాలో యుద్దాలే చేసిన సంఘటనలు మరియు సందర్భాలు చాలానే ఉన్నాయి. కాని వీరిద్దరి స్నేహం మరో లెవల్ అని తేలిపోయింది. సినిమా కోసం జక్కన్న దర్శకత్వంలో వీరిద్దరు స్నేహం గా ఉంటున్నారేమో అని.. సినిమా ప్రమోషన్ లో భాగంగా వీరిద్దరు జనాల అటెన్షన్ ను దక్కించుకునేందుకు ఎప్పటి నుండో స్నేహితులం అని చెప్పుకుంటూ కలరింగ్ ఇచ్చే ప్రయత్నాలు చేస్తున్నారేమో అంటూ కొందరు అనుమానం వ్యక్తం చేశారు. కాని అసలు విషయం ఏంటీ అంటే వీరిద్దరు ఈ సినిమా కంటే చాలా ముందే చాలా క్లోజ్ ఫ్రెండ్స్. ఎంత క్లోజ్ అనేది అనీల్ రావిపూడి ఇంటర్వ్యూలో ఎన్టీఆర్ చెప్పుకొచ్చాడు. చాలా మందికి తెలియని విషయం ఏంటీ అంటే ప్రణతి పుట్టిన రోజు తర్వాత ఒక్క రోజులోనే చరణ్ పుట్టిన రోజు వస్తుంది. అంటే మార్చి 26వ తారీకున ప్రణతి పుట్టిన రోజు అయితే ఆ తర్వాత రోజు మార్చి 27వ తారీకు చరణ్ బర్త్ డే. ప్రణతి పుట్టిన రోజు అంతా తనతోనే ఉంటాను. అర్థ రాత్రి 12 గంటలు అయితే చరణ్ ఇంటి ముందు నా కారు ఆగుతుంది. ఇద్దరం కలిసి కారులో బయటకు వెళ్తాం. ప్రణతి ఎటు వెళ్లావు అంటే బయటకు వచ్చాను అంటాను. నా బర్త్ డే కదా అంటే నీది పూర్తి అయ్యింది కదా.. ఇప్పుడు చరణ్ బర్త్ డే అంటూ చాలా సార్లు మేమిద్దరం కలిసి తిరిగిన రోజులు ఉన్నాయని ఎన్టీఆర్ చెప్పుకొచ్చాడు. ఇన్నాళ్లు చరణ్ మరియు ఎన్టీఆర్ ల మధ్య నిజంగా ఇంత స్నేహం ఉందా.. సినిమా కోసమే వీరిద్దరు యాక్టింగ్ చేస్తున్నారా అంటూ కొందరిలో ఉన్న అనుమానాలకు ఈ సమాధానం తెర దించినట్లు అయ్యింది. వీరిద్దరు కూడా సుదీర్ఘ కాలంగా స్నేహంగా ఉంటూ వస్తున్నారు. అందుకే ఈ సినిమా లో నటించేందుకు ఓకే చెప్పారు. రామ్ చరణ్ పారితోషికం కూడా ఎన్టీఆర్ ఈ సినిమా కు మాట్లాడాడట. ఈ సంఘటన కూడా వారి స్నేహం ను నిరూపిస్తుంది.

# కళావతి" సెన్సేషన్ మామూలుగా లేదుగా!




సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా డైరెక్టర్ పరశురామ్ దర్శకత్వం లో తెరకెక్కుతున్న తాజా చిత్రం సర్కారు వారి పాట. మైత్రి మూవీ మేకర్స్, ఎంటర్ టైన్మెంట్స్ మరియు 14 రీల్స్ ప్లస్ పతాకం పై ఈ చిత్రాన్ని సంయుక్తం గా నిర్మిస్తున్నారు. మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం నుండి ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, వీడియో లకి ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి భారీ రెస్పాన్స్ వస్తోంది. ఈ చిత్రం నుండి విడుదల అయిన కళావతి సాంగ్ కి విశేష ఆదరణ లభిస్తోంది. ఇప్పటికే ఈ పాట కి రీల్స్ భారీగా వస్తున్నాయి. ఫ్యాన్స్ ఈ పాట తో చేస్తున్న హంగామా అంతా ఇంతా కాదు. తాజాగా ఈ పాట యూ ట్యూబ్ లో 90 మిలియన్ వ్యూస్ ను సొంతం చేసుకుంది. 1.6 మిలియన్ లైక్స్ తో దూసుకు పోతుంది. మే 12, 2022 వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# బన్నీ - జక్కన్న.. మధ్యలో బోయపాటి..!




దర్శకధీరుడు రాజమౌళి - స్టార్ హీరో అల్లు అర్జున్ కాంబినేషన్ లో ఓ క్రేజీ ప్రాజెక్ట్ కు సన్నాహాలు మొదలయ్యాయని నిన్నటి నుంచి మీడియా - సోషల్ మీడియా కోడై కూస్తోంది. బాహుబలి రచయిత విజయేంద్ర ప్రసాద్ అందించే కథతో వీరి కాంబోలో ఓ ప్రాజెక్ట్ ఫిక్స్ అయింది. కాకపోతే అది కార్యరూపం దాల్చడానికి సమయం పట్టే అవకాశం ఉంది. 'పుష్ప: ది రైజ్' మూవీతో పాన్ ఇండియా స్టార్ గా ఎదిగాడు అల్లు అర్జున్. ముఖ్యంగా నార్త్ మార్కెట్ లో ఈ సినిమా భారీ కలెక్షన్స్ అందుకుని అమాంతం బన్నీ క్రేజ్ ను రెట్టింపు చేసింది. దీంతో ఇప్పుడు స్టైలిష్ స్టార్ తదుపరి ప్రాజెక్ట్స్ పై మరింత శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇకపై అన్నీ పాన్ ఇండియా అప్పీల్ ఉండేలా సినిమాలు చేయడానికి ప్లాన్స్ చేసుకుంటున్నారు. ప్రస్తుతం సుకుమార్ దర్శకత్వంలో 'పుష్ప: ది రూల్' సినిమాని సెట్స్ మీదకు తీసుకెళ్లడానికి బన్నీ సన్నద్ధం అవుతున్నారు. మొదటి భాగానికి మించి ఉండేలలా మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈలోపు తన తర్వాతి సినిమాలకు సంబంధించిన పనులపై ఫోకస్ పెట్టారు అల్లు అర్జున్. పలువురు క్రేజీ దర్శకులతో సమావేశమవుతూ చర్చలు జరుపుతున్నారు. ఇందులో భాగంగా రాజమౌళితో అగ్ర హీరో ఓ మూవీ సెట్ చేసుకున్నారని తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ 2024 జనవరిలో సెట్స్ పైకి వెళ్లనుందని సమాచారం. ఈ గ్యాప్ లో బోయపాటి శ్రీను దర్శకత్వంలో బన్నీ ఓ మూవీ చేయనున్నారని టాక్ వినిపిస్తోంది. 'సరైనోడు' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత బన్నీ - బోయపాటి కాంబినేషన్ లో మరో సినిమాకు ఎప్పటి నుంచో ప్రయత్నాలు జరుగుతున్నాయి. గీతా ఆర్ట్స్ బ్యానర్ లో 'పుష్ప' పార్ట్-1 తర్వాత ఈ ప్రాజెక్ట్ చేయాలని అనుకున్నారు. అయితే ఇప్పుడు 'పుష్ప 2' ని ముందుగా పూర్తి చేయాలని ప్లాన్ చేయడంతో.. బోయపాటి వెయిటింగ్ లిస్టులో ఉండాల్సి వచ్చింది. కాకపోతే 'పుష్ప: ది రూల్' సినిమా తర్వాత బోయపాటి సినిమా కోసం డేట్స్ ఇచ్చారని టాక్ వినిపిస్తోంది. 2023లో వీరి కాంబోలో మూవీ సెట్స్ పైకి వెళ్తుందని అంటున్నారు. అంటే రాజమౌళి సినిమా కంటే ముందు బోయపాటితో బన్నీ ఓ పాన్ ఇండియా చిత్రం చేస్తారన్నమాట. ఇకపోతే ఇటీవల బాలీవుడ్ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీతో అల్లు అర్జున్ భేటీ అవ్వడంతో వీరి కలయికలో ఓ ప్రాజెక్ట్ ఉంటుందనే టాక్ బీటౌన్ లో మొదలైంది. అలానే సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తో కూడా ఓ మూవీ కోసం డిస్కషన్స్ జరుగుతున్నాయని అంటున్నారు. త్వరలోనే బన్నీ లైనప్ పై క్లారిటీ రానుంది.

# ఒకే కథతో వస్తోన్న నాని నాగశౌర్య..సక్సెస్ అవుతారా?



ఒకే కథతో ఇద్దరు హీరోలు ఒకే సమయంలో సినిమా చేయడం చాలా అరుదుగా జరుగుతుంటుంది. గతంలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ నందమూరి కళ్యాణ్ ఒకేసారి ఒకే కథతో టెంపర్ పటాస్ చిత్రాలు చేశారు. విచిత్రం ఏంటంటే.. ఈ రెండు సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్గా నిలిచాయి. ఇక ఇప్పుడు న్యాచురల్ స్టార్ నాని యంగ్ హీరో నాగశౌర్యలు సైతం ఒకే కథతో వేరు వేరు సినిమాల ద్వారా ప్రేక్షకులను పలకరించబోతున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే..శ్యామ్ సింగరాయ్తో సక్సెస్ ట్రాక్ ఎక్కిన నాని నటించిన తాజా చిత్రం అంటే.. సుందరానికీ!. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహించిన ఈ మూవీలో మలయాళ ముద్దుగుమ్మ నజ్రియా నజిమ్ హీరోయిన్గా నటిస్తోంది. నరేష్ రోహిణి శ్రీకాంత్ అయ్యంగార్ ముఖ్యమైన పాత్రల్లో కనిపించనున్నారు. మైత్రీ మూవీస్ బ్యానర్ పై నవీన్ యెర్నేని వై. రవిశంకర్ సంయుక్తంగా నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ సినిమా జూన్ 10న విడుదల కానుంది. అలాగే నాగ శౌర్య విషయానికి వస్తే.. ఈయన తాజా చిత్రం కృష్ణ వ్రింద విహారి. అనీష్ కె కృష్ణ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. నాగశౌర్య సొంత నిర్మాణ సంస్థ ఐరా క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మితమవుతున్న ఈ చిత్రంలో షిర్లీ సేతియా హీరోయిన్గా నటిస్తోంది. మహతి స్వర సాగర్ స్వరాలు సమకూర్చుతున్నారు. ఇక ఈ చిత్రం ఏప్రిల్ 22న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అయితే ఈ రెండూ ప్రేమ కథా చిత్రాలే. రెండిట్లో కూడా హీరోలు బ్రాహ్మణ కుర్రాడి పాత్రనే పోషిస్తున్నారు. బ్యాక్ గ్రౌండ్ ఒకేలా ఉంది. ఈ నేపథ్యంలోనే అంటే.. సుందరానికీ! నాని స్టైల్లో కృష్ణ వ్రింద విహారి నాగ శౌర్య స్టైల్లో ఉన్నా.. ఈ రెండు సినిమాలకు దాదారు అరవై శాతం పోలికలు ఉంటాయని ప్రచారం జరుగుతోంది. మరి ప్రచారమే నిజమైతే.. ఒకే కథతో వచ్చి నాని నాగశౌర్యలు ఎంత వరకు సక్సెస్ అవుతారో చూడాలి.

ఒకే కథతో ఇద్దరు హీరోలు ఒకే సమయంలో సినిమా చేయడం చాలా అరుదుగా జరుగుతుంటుంది. గతంలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ నందమూరి కళ్యాణ్ ఒకేసారి ఒకే కథతో టెంపర్ పటాస్ చిత్రాలు చేశారు. విచిత్రం ఏంటంటే.. ఈ రెండు సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్గా నిలిచాయి. ఇక ఇప్పుడు న్యాచురల్ స్టార్ నాని యంగ్ హీరో నాగశౌర్యలు సైతం ఒకే కథతో వేరు వేరు సినిమాల ద్వారా ప్రేక్షకులను పలకరించబోతున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే..శ్యామ్ సింగరాయ్తో సక్సెస్ ట్రాక్ ఎక్కిన నాని నటించిన తాజా చిత్రం అంటే.. సుందరానికీ!. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహించిన ఈ మూవీలో మలయాళ ముద్దుగుమ్మ నజ్రియా నజిమ్ హీరోయిన్గా నటిస్తోంది. నరేష్ రోహిణి శ్రీకాంత్ అయ్యంగార్ ముఖ్యమైన పాత్రల్లో కనిపించనున్నారు. మైత్రీ మూవీస్ బ్యానర్ పై నవీన్ యెర్నేని వై. రవిశంకర్ సంయుక్తంగా నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ సినిమా జూన్ 10న విడుదల కానుంది. అలాగే నాగ శౌర్య విషయానికి వస్తే.. ఈయన తాజా చిత్రం కృష్ణ వ్రింద విహారి. అనీష్ కె కృష్ణ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. నాగశౌర్య సొంత నిర్మాణ సంస్థ ఐరా క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మితమవుతున్న ఈ చిత్రంలో షిర్లీ సేతియా హీరోయిన్గా నటిస్తోంది. మహతి స్వర సాగర్ స్వరాలు సమకూర్చుతున్నారు. ఇక ఈ చిత్రం ఏప్రిల్ 22న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అయితే ఈ రెండూ ప్రేమ కథా చిత్రాలే. రెండిట్లో కూడా హీరోలు బ్రాహ్మణ కుర్రాడి పాత్రనే పోషిస్తున్నారు. బ్యాక్ గ్రౌండ్ ఒకేలా ఉంది. ఈ నేపథ్యంలోనే అంటే.. సుందరానికీ! నాని స్టైల్లో కృష్ణ వ్రింద విహారి నాగ శౌర్య స్టైల్లో ఉన్నా.. ఈ రెండు సినిమాలకు దాదారు అరవై శాతం పోలికలు ఉంటాయని ప్రచారం జరుగుతోంది. మరి ప్రచారమే నిజమైతే.. ఒకే కథతో వచ్చి నాని నాగశౌర్యలు ఎంత వరకు సక్సెస్ అవుతారో చూడాలి.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989